# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 17, జనవరి 2025 | 16 పేజీలు


## అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి జాబితా వివరాలను ప్రదర్శించాలి



16లో.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





2 లో..

- పూజరి కాంకేర్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్
- 12 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో అగ్రనేతలు..?
- ఛత్తీస్‌గఢ్ తెలంగాణ పోలీస్‌ల జాయింట్ ఆపరేషన్
- ఇద్దరికి గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

# దాడి.. ప్రతిదాడి

**జమ్మికుంట /హుజురాబాద్, ప్రభాత వార్త:** తెలంగాణా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా పూజరికాంకేర్ అటవీ ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా తెలంగాణా కేడర్ కి చెందిన ఇరువురు పోలీసు బలగాలకు గాయాలయ్యినట్లు తెలుస్తుంది.తెలంగాణా సరిహద్దుకు కూతవేటు దూరంలో ఉన్న పూజరికాంకేర్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో తెలంగాణ చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన డిఅర్జీ ఎస్టీఫ్ సిఆర్ పిఎఫ్ గ్రేంహడ్స్ బలగాలు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో మావోయిస్టుల రహస్య ప్రాంతాన్ని చుట్టుముట్టిన బలగాల రాకను గమనించిన మావోలు తప్పించుకునే క్రమంలో భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు.దీంతో భద్రతా బలగాలు సైతం కాల్పులకు దిగారు.ఇరువురి మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా మరికొంత మంది గాయాలపాలైనట్లు తెలిసింది.

# పదోన్నతితో పోలీసు శాఖలో స్థాయితోపాటు మరింత బాధ్యత



16లో..

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- 13 మంది ఎఎస్ఐలకు ఎస్ఐగా పదోన్నతి




9లో..

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శ్రీలక్ష్మి, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అధికార ప్రతిరోజు పరిశీలించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 6వ,7వ,8వ వార్డులలో గురువారం 1 కోటి 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా..



16లో..

# దాడి.. ప్రతిదాడి

మొదటి పేజి తరువాయి..

మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఇరువురు బలగాలకు గాయాలైనట్లు తెలిస్తుంది.ఇరువురి మధ్య జరిగిన కాల్పుల్లో మావోయిస్టులు భారీగా నష్టపోయినట్లు తెలుస్తుంది. గడిచిన నెలరోజుల వ్యవధిలో వరుసగా ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్నాయి. ఏడాది కాలంలో భద్రతా బలగాలు జరిపిన దాడిలో సుమారు 220 మావోయిస్టులు మృతిచెందగా అనేక మంది లొంగిపోయారు.మావోయికాన్ని రెండేళ్లలో కూకటివేళ్లతో పెకిలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ప్రకటించిన విధంగానే భద్రతా బలగాలు దండకార్యాన్ని జల్లెడ పడుతున్నాయి.ఏడాది కాలంగా మావోయిస్టులపై పట్టు సాదిస్తున్న బలగాలను ఎలాగైనా ఎదురుదెబ్బ తియ్యాలని భావించిన మావోలు ఐఈడీ పేల్చి తొమ్మిది మందిని హతమర్చారు.ఈ ఘటనలో ఎనిమిది మంది డిఆర్జీ బలగాలతోపాటు వాహన డ్రైవర్ మృతిచెందిన సంఘటన తెలిసిందే..మావోయిస్టు చర్యలకు ధీటుగా బదులిస్తామని చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి ప్రకటించిన పదిరోజుల్లోనే పూజర్ కాంకేర్ అటవి ప్రాంతంలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మందిని హతమర్చడం తీవ్ర చర్చంశనీయం అయ్యింది.అయితే ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతం తెలంగాణా సరిహద్దుకు కూతవేటు దూరం కావడంతోపాటు ఈ ప్రాంతంపై తెలంగాణా గ్రేహాండ్స్ బలగాలకు ఈ ప్రాంత పోలీసు ఉన్నతాధికారులకు పట్టుఉండటంతో జాయింట్ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తుంది.కాగా గడిచిన ఏడాదిన్న కాలంలో తెలంగాణా చత్తీస్‌గఢ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టిన దాఖలాలులేవని చెప్పవచ్చు.ఎన్ కౌంటర్ ప్రాంతంలో భారీ మొత్తంలో ఆయుధాలు మందుగుండి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

# ఎన్ వై కే ఆధ్వర్యంలో యువకుల స్వచ్ఛభారత్




**చొప్పదండి ప్రభాతవార్త:**
స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తఆధ్వర్యంలో పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ పరిసరాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ శశికాంత్ అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ రాము వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారుఅనంతరం నవతరం యూత్ సభ్యులు స్వచ్ఛభారత్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ చల్లా అనూష్, జిట్ట కుమార్, అర్ధవిల్లి శ్రీనివాస్, మునిగంటి రాజు, కొత్త అఖిల్, వడ్లకొండ ఆకాష్, అజయ్, వెంకటేష్, నిఖిల్, శేఖర్, కైఫ్, సిద్దార్థ, జగదీష్, వేణు తదితరులు పాల్గొన్నారు

# కనిపెంచితే కాదంటున్నాడు..!

**పెరిగి పెద్దయి తండ్రి గుండెల పై తన్నుతున్నాడు**

**ఆస్తి మొత్తం కాజేసి, తండ్రిని ఇంటి నుండి వెళ్లగొట్టిన వైనం..**

**చేసేది లేక పోలీసులను ఆశ్రయించిన వృద్ధుడు**

**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలో ఘటన**



**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:**
కనిపెంచిన కన్న తండ్రిని ప్రబుద్ధుడు ఇప్పుడు కాదంటున్నాడు తల్లి నవమాసాలు మోసి పెంచితే తండ్రి పెరిగి పెద్దయి ప్రయోజకుడు అయ్యేవరకు తన భుజస్కందాలపై పెట్టుకుని ముందుకు నడిపిస్తారు అలాంటి తండ్రిని ఆస్తి మొత్తం కాజేసిన తర్వాత తన బాగోవులు చూడనంటూ ఇంట్లో నుండి బయటకు వెళ్లగొట్టాడు చివరకు తన నానమ్మ మృతి చెంది అంత్యక్రియలు చేసేందుకు కూడా ఇంట్లోకి రానివ్వకుండా తన కర్కశాన్ని చూసి ఇంటి ముందు నుండే కార్యక్రమాలను చేసుకు వెళ్లాలని బెదిరింపు చర్యలకు పాల్పడ్డాడు దీంతో చేసేదేమీ లేక మూడు సంవత్సరాల క్షోభ అనుభవించి ప్రస్తుతం ఆ వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడు.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన గుజ్జుల రాజిరెడ్డి అనే వృద్ధుడు తన కుమారుడు గుజ్జుల వినయ్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మన్నపేట శివారు దొడ్లగడ్డ గ్రామానికి చెందిన రాజిరెడ్డి 33 సంవత్సరాల క్రితం మైలారం గ్రామానికి చెందిన సుజాతను వివాహం చేసుకున్నాడు వారి ఇరువురి దాంపత్య జీవితంలో ఓ కుమార్తె కుమారుడు వినయ్ రెడ్డి జన్మించారు అనంతరం ఐదు సంవత్సరాల తర్వాత రాజిరెడ్డి అదే గ్రామానికి చెందిన మరో మహిళను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు ఈ ప్రేమ వివాహం సైతం మొదటి భార్య సుజాతను ఒప్పించే పెళ్లి చేసుకుని దాదాపు అందరూ కలిసి 25 సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో సంసార జీవితాన్ని గడిపారు. రెండో వివాహం చేసుకున్న యశోదకు సైతం ఓ కుమార్తె జన్మించింది.ఈ రకంగా అందరు అన్యోన్యంగా ఉంటూ పిల్లలు పెరిగి పెద్దయ్యే వరకు ఎంతో ఆనందంగా ఉన్నారు. కానీ వినయ్ రెడ్డి పెరిగి పెద్దయ్యాక తన తండ్రి పట్ల కర్కషత్వాన్ని ప్రదర్శించాడు. రాజిరెడ్డికి తన తాతల కాలం నుండి వస్తున్న దాదాపు 15 ఎకరాల భూమిని కాజయాలని తన తల్లి సుజాతతో కలిసి పక్కా ప్లాన్ రచించాడు. ఈ మేరకు పెద్ద కుమార్తె శ్రావణి పెండ్లి పూర్తయిన తర్వాత నా తండ్రిని బెదిరించి చంపేస్తానని చెప్పి చెప్పినట్టు వినకపోతే చిన్న కుమార్తెను చిన్న భార్యను సైతం చంపేస్తానని బెదిరించాడు. భూమి మొత్తం తన పేరిట చేయాలని వేధింపులకు దిగాడు. దీంతో తన చిన్న భార్యకు తెలియకుండా కొడుకు చంపేస్తా అనడంతో భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. వినయ్ రెడ్డి పేరున భూమి కాగానే రాజిరెడ్డిని , రాజిరెడ్డి తల్లి వనమ్మను రెండో భార్యను యశోదను, కుమార్తెను ఇంట్లో నుండి 2022 లో బయటకు పంపించాడు. కొడుకు భయంతో ఎన్ని రోజులపాటు భయపడిన ఆ తండ్రి , తన తల్లి అంత్యక్రియల కోసం రెండు నెలల క్రితం ఇంటికి వెళితే అవమానించి ఇంట్లో శవాన్ని వేయనీయకుండా బయట నుండే కార్యక్రమాలు చేయడంపై రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశాడు. చుట్టుప్రక్కల ప్రజలు అందరూ వచ్చి నచ్చ చెప్పిన తర్వాత కార్యక్రమాలు చేసుకున్నారు కానీ ఇంట్లోకి మాత్రం రానివ్వలేదు దీంతో మదనపడిన రాజిరెడ్డి ఎలాగైనా తన కుమారుడికి బుద్ధి చెప్పారని నిర్ణయించుకున్నాడు ఈ మేరకు వర్ధన్నపేట పోలీసులను వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించాడు సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2005 రెవెన్యూ చట్టం ప్రకారం తన బాగోవులు తన భార్య బాగోగులు చూసుకొని తన కుమారుడు వినయ్ రెడ్డి పట్ల చర్యలు తీసుకోవాలని తనను బెదిరించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి పట్టా పాస్బుక్ రద్దుచేసి తనపై చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు కుమారుడి పట్ల రక్షణ కల్పించాలని ఇటు పోలీసులను తనకు రెవెన్యూ చట్టం ప్రకారం తన భూమి తనకు చెందాలని వినతి పత్రాలు అందజేశాడు. తన తదనంతరం చట్ట ప్రకారం తన వారసులకు తన కుటుంబ సభ్యులకు ఈ భూమి చెందాలని అక్రమంగా బెదిరించి ఎక్కించుకున్న భూమిని అందరికీ చెందేలా చూడాలని కోరుతున్నాడు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త**
నగరంలోని చాణిక్య ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు ఈ మేరకు పాఠశాలలో 200506 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారికి విద్య బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీతలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగినప్పుడు తమకు ఆనందం కలుగుతుందని తెలిపారు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ జి వెంకట్రాంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూర్మాచలం రత్నాకర్ సత్యం రాము రవీందర్ రాజయ్య వెంకటరమణ రావు రామకృష్ణారెడ్డి కొండల్ రెడ్డి సునీత



శారద అరుణ నిర్మల తదితరులు పాల్గొన్నారు

# చిపెల్లి రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ చీపెల్లి రవీందర్ కుటుంబాన్ని గురువారం నాడు జిల్లా కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పరామర్శించారు. బిజెపి నాయకులు చీపెల్లి రవీందర్ మాతృ యోగం చెందారు. ఆయన తల్లి గంగమ్మ (70) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, యం పి డి ఓ కందుకూరి రవిబాబు, వివిధ పార్టీల నాయకులు ఏసిఎస్ రాజు, ముష్కరి బాలాజీ, మ్యాన మహేశ్, వీరబత్తిని అనిల్ కుమార్, మహ్మద్ రఫీ, ఆముద రాజు తదితరులు చిపెల్లి రవీందర్ ను పరామర్శించి ఓదార్చారు. కాగా రవీందర్ స్వగ్రామమైన కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో వారి తల్లి గంగమ్మ అంత్యక్రియలు నిర్వహించగా బంధుమిత్రులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలిఖిఎస్సై రమేష్

**ఓదెల ప్రభా వార్త:**
గ్రామాలలో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామస్తులతో సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా జీవితంలోకి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని వారి జీవితాలను మత్తుకు బానిసలను చేయవద్దని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఉండాలని సీసీ కెమెరాలు యొక్క ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు గ్రామంలో ఉన్నటువంటి సమస్యల గురించి అడిగి



తెలుసుకుని, గ్రామంలో దొంగతనాల నివారణకై అదేవిధంగా మత్తుపదార్థాల నిర్మూలనకై కృషి చేయాలని అలాగే సైబర్ నేరాల గురించి, డైల్ 100 ప్రాముఖ్యత గురించి షీ టీం యొక్క పనితీరు గురించి అవగాహన కల్పించినారు

# ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న

**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన దాసరి రమ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య పరిస్థితితులతో బాధపడుతు తూడి లచ్చన్న ను తన నివాసం లో కలవడం జరిగింది వెంటనే స్పందించి వారి గ్రామానికి వెళ్లి పరామర్శించి సర్జరీ కోరకు 10000/ ఆర్థిక సహాయం అందజేశారు

# చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదిహేడు గ్రామాలకు చెందిన ప్రజలకు వివిధ రకాలైన వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ మొదలుకొని రక్త పరీక్షలతో బాటు అవసరమైన ఇతర పరీక్షలు కూడా చేయించుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు గర్భధారణ మొదలుకొని ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు, కావల్సిన మందులతో బాటు ఆరోగ్యవంతమైన సాధారణ ప్రసవాలు చేసే వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఆసుపత్రిలో ఉన్నారు. ఇందులో భాగంగా బుధవారం రోజున చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన పందిపెల్లి శివాంజలి అనే మహిళ రెండవ కాన్పు కొరకు చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారని నార్మల్ డెలివరీ అనంతరం పండంటి బాబు జన్మించారని, శిశువు, తల్లి క్షేమంగా ఉన్నారని డాక్టర్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. వీరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాలైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నార్మల్ డెలివరీ వలన మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఇందులో స్టాఫ్ నర్స్ సునీత, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రకళ, ఏఎన్ఎం మమత, ఆశ కార్యకర్త నిర్మల, స్వరూప తదితరులు పాల్గొన్నారు. నార్మల్ డెలివరీ అవటంలో కృషి చేసిన వైద్య సిబ్బందికి, డాక్టర్‌కు బాలింత తల్లి సుజాత కృతజ్ఞతలు తెలిపింది. కార్పోరేట్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో లభ్యం అవుతున్నట్లు హర్షం వ్యక్తం చేసింది.



## అనారోగ్య బాధితురాలికి రూ.2.50లక్షల ఎల్ఓసి

**- అందజేసిన మంత్రి ఆసుపత్రి సహాయకుడు**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన పాశం రాజమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆపరేషన్ ఖర్చులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రాజమ్మ ఆపరేషన్ కోసం రూ.2.50లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో నిమ్స్ ఆసుపత్రి సహాయకుడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాశం రాజమ్మ కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేశారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని స్థితిలో సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి మంజూరు చేయించినందుకు మంత్రి శ్రీధర్‌బాబుకు పాశం రాజమ్మ, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## భౌతికదాడులు చేసుకోవడం సరికాదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



జిడికె 11వ ఇంక్లయిన్‌లో ఓవర్‌మెన్ శ్రీనివాస రావు సర్దార్‌గా పని చేస్తున్న కార్మికుడు మేడ అజయ్‌పై భౌతిక దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి ఏరియా ఆసుపత్రిలో చేరగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు గురువారం పరామర్శించారు. విధులకు హాజరై రిపోర్టు చెప్పే క్రమంలో మాట మాట పెరిగి వ్యక్తిగత ప్రతిష్టతో దూషించుకుంటూ అంతటితో ఆగకుండా భౌతిక దాడికి సైతం పాల్పడటం సరైన చర్య కాదని అన్నారు. రిపోర్టు విషయంలో తప్పులుంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన శిక్ష విధించాలి కానీ ఇలా పని విషయమై గొడవ పడుతూ వ్యక్తిగత దూషణతోపాటు భౌతిక దాడి చేయడం సరైన పద్ధతి కాదని, ఈ విషయంలో సదరు ఓవర్‌మెన్‌పై తగిన చర్య తీసుకొని ఇక్కడి నుంచి ట్రాన్స్ ఫర్ చేయాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం

ప్రభాతవార్త ఎలిగేడు :



ఎలిగేడు మండలం శివ పెల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్ర మాలపై పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపీ వోలు డీఈలు ఏఈలు పాల్గొన్నారు

## ఎంపీ నిధుల నుండి వేములవాడ రూరల్ మండలంలో అభివృద్ధి పనులకు కోటి నాలుగు లక్షల నిధులు మంజూరు

–హర్షం వ్యక్తం చేసిన రూరల్ బిజెపి నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిధుల నుండి వేములవాడ రూరల్ మండల పరిధిలోని గ్రామాలలో అభివృద్ధి కోసం, కోటి నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం పట్ల వేములవాడ రూరల్ మండల బిజెపి అధ్యక్షులు పరమేష్ హర్షం వ్యక్తం చేశారుగురువారం వేములవాడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నిధుల మంజూరు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కు సహకరించిన వేములవాడ బిజెపి ఇన్చార్జి చేన్నమనేని వికాస్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం బిజెపి నాయకులు కుంటయ్య, ప్రవీణ్, రాజేందర్, శేఖర్, నరేందర్, తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజుకు కు సన్మానం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లె గ్రామంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ను నాగయ్య పల్లి గ్రామంలో మహిళా సంఘము ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ స్వగ్రామంలో తనకు ఘన సన్మానం చేసిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రైతుల కు అన్ని విధాల తోడ్పాటు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్రయ్య. మల్లేశం. రొండి దేవేంద్ర ,గోపు మనీలా, జంగం లక్ష్మి, రేవత, పుష్పలత,మమత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పంచాయితీలలో రేషన్ కార్డు లబ్ధిదారుల పరిశీలన

**కారేపల్లి జనవరి 16 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం లో గల 41 గ్రామపంచాయతీలలో రేషన్ కార్డుల లబ్ధిదారుల పరిశీలన సర్వే గురువారం నిర్వహించారు. రెండు రోజులపాటు పంచాయతీ కార్యదర్శుల పరిశీలనానంతరం జిల్లా అధికారులకు నివేదిక పంపనున్నారు .

సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని కుటుంబాల జాబితా కనుగుణంగా మండల పరిధిలోని. కొత్త తండా గ్రామపంచాయతీ లో 12 మంది దరఖాస్తు చేసుకున్న వారికి పంచాయతీ కార్యదర్శి ఎం హరినాయక్ సర్వే నిర్వహించారు

# నేరాలు-దారుణాలు

## వ్యక్తిపై కేసు నమోదు

**తంగళ్ళపల్లి,జనవరి 16,ప్రభాతవార్త:**



పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.ఉమెన్స్ సెఫ్టీలో భాగంగా గురువారం రోజున తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామానికి పోలీసులు వెళ్లగా బహిరంగ ప్రదేశంలో గుండి ప్రశాంత్ అనే యువకుడు మద్యం సేవిస్తుండగా విధుల్లో భాగంగా అక్కడకి వెళ్ళినా పోలీసు కానిస్టేబుల్స్ పై సదరు యువకుడు దురుషురుగా ప్రవర్తించాడు.జరిగిన ఘటనపై బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ప్రశాంత్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి గుండి ప్రశాంతును అరెస్టు చేసి కోర్టుకు తరలించగా సిరిసిల్ల కోర్టు ముద్దాయికి 15 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు పంపించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ విధులకు ఆటకం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ధాన్యం దొంగిలించిన ముగ్గురు వ్యక్తుల రిమాండ్

**- ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్**

**- 40 క్వింటాళ్ల ధాన్యం, రూ. 40 వేల నగదు, వాహనాలు సీజ్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వరి ధాన్యం దొంగిలించిన కేసులో ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గురువారం రాత్రి గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో రిమాండ్ కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని నర్మాల, మల్లారెడ్డిపేట గ్రామాలలో ధాన్యం దొంగిలించిన కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన నిమ్మ పరశురాములు, రాజేశ్వర్, మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కర్ర స్వామిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. వారి వద్ద నుండి 40 క్వింటాళ్ల ధాన్యం, రూ. 40 వేల నగదు తో పాటు, మూడు వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన కర్ర స్వామి వద్ద నుండి ధాన్యంతో పాటు ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. దొంగలను పట్టుకున్న ఎస్సై శ్రీకాంత్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిని సిఐ ఈ సందర్భంగా అభినందించారు.

## మెడికల్ క్లినిక్ ల తనిఖీ సీజ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలోని పలు మెడికల్ క్లినిక్ లను గురువారం రాత్రి అధికారులు తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని రెండు క్లినిక్ లతోపాటు మండల పరిధిలోని దమ్మన్నపేట, లింగన్నపేట గ్రామాలలోని క్లినిక్ లను తహాసిల్దార్ లగిశెట్టి భూపతి, మండల వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, వైద్య సిబ్బంది తనిఖీ చేశారు. క్లినిక్ లలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం వాటిని సీజ్ చేశారు. జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు క్లినిక్ లను తనిఖీ చేసినట్లు సమాచారం.

# ప్రమాదాలకు నిలయంగా మారి మన్నెగూడెం రోడ్లు

భీమారం, ప్రభాతవార్త



మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని ప్రధాన రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. మన్నెగూడెం గ్రామంలోని తక్కలపల్లి, బొమ్మెన వెళ్లే ప్రధాన మార్గాలలోని రోడ్డుల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం, అట్టి గుంతలో వాహనాలు నడపడంతో ప్రయాణీలకు, వాహన చోధకులు నడుము సబంధిత వ్యాధులతో ఆస ృతుల పాలౌతున్నారు. ఇట్టి గుంతల గుండా అక్రమ ఇసుక, మొరం రవాణా చేసే టిప్పర్లు, వ్యవసాయ భూములను దున్నే కేజీవీల్స్ వెళ్లడంతో ఆ రోడ్లు సర్వనాశనంగా మారి ప్రాణాలను హరించే మృత్యుగుంతలుగా మారాయి. రాత్రి వేళల్లో ఈ రోడ్ల గుంతలు వెళ్లే వాహనదారులు రోజుకు ఒక్కరు చొప్పున కింద పడి గాయాల పాలౌతున్నారు. ఇట్టి గుంతలను పూడ్చి రోడ్లు వేయాలని పలుసార్లు అధికారులకు ఫిర్యాదు అందినప్పటికీ వాటిని పట్టించుకునే పాపన పోలేదు. భీమారం, కథలాపూర్ మండలాలను కలిపే ఏకైక మార్గం ఈ రోడ్డు కావడంతో నిత్యం వందలాది వాహనాలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. మన్నెగూడెం గ్రామ శివారులో మూలమలుపు ఉండడం, మధ్యలో మురికి కాల్వల ఉండగా అట్టి కాల్వపై ఉన్న బిల్ల మధ్యలో కూలిపోవడంతో వాహనదారులు కొంచెం ఆదమరిచిన ప్రమాద బారిన పడి ప్రాణాలు పోగోట్టుకునే అవకాశం లేకపోలేదు. ప్రమాదకరంగా మురికి కాల్వపై బిల్ల కూలిపోయిందని, అట్టి బిల్లను ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించుకున్నా వారిలో చలనం లేకుండా పోయింది. నిత్యం ఇంటిపన్నులు, నల్లా బిల్లులు వసూలుపై ఉన్న ధ్యాస, ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే సోయి లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సబంధిత అధికారులు ప్రజల, వాహనదారుల కష్టాలను తొలగించి కొత్త రోడ్లు ఏర్పాటు చేసిన ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### రోజుకో ప్రమాదం జరుగుతుంది

– కొత్తపల్లి మహేష్, వ్యాపారవేత్త



మన్నెగూడెం గ్రామంలోని రోడ్లు పూర్తి స్థాయిలో చెడిపోవడంతో రోజుకో ప్రమాదం జరుగుతుంది. మన్నె గూడెం-బొమ్మెన రోడ్డు పైన స్లాబ్ మధ్యలో రంధ్రం ఏర్పడడంతో కుటుంబంతోని బైక్ పైన వస్తున్న చాలా మంది ప్రమాదవశాత్తు పడి గాయాలపాలయ్యాడు. ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



రైతుల చిరకాల వాంఛ పసుపు బోర్డు ప్రకటించి బోర్డు కార్యాలయాన్ని నిజామాబాద్ ప్రాంతానికి ఇచ్చిన సందర్భంగా వెంకటాపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు రైతులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి, పసుపు బోర్డుకు కృషి చేసిన ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కార్యదర్శి సంకు నరేందర్, కిసాన్ మోర్చ మండలాధ్యక్షులు విఠల్ రాజేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చ అధ్యక్షులు సల్ల లింగారెడ్డి, మాజీ సర్పంచ్ తోట పెద్దలింగారెడ్డి, బూత్ అధ్యక్షుడు ద్యాగ వెంకటేష్ , సీనియర్ నాయకులు బర్కం అశోక్, బర్కం సతీష్, ఆకుల వెంకటేష్, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతికి సన్నాహాలు

**- టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి ఏడుకొండలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 18న ఎన్‌టిఆర్ 29వ వర్ధంతికి సన్నాహాలు చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు తెలిపారు. గోదావరిఖనిలోని టిడిపి అనుబంధ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కార్యాలయంలో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం కార్యాలయంలో జరిగిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకొని గోదావరిఖనిలు పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదులో ప్రజలు, అభిమానులు, రైతులు, కర్షకులు, కార్మికులు, వివిధ సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొని సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ సభ్యత్వం తీసుకోవడంతో వారికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, భవిష్యత్‌లో ప్రజల పక్షాన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పొందడంలో అహర్నిషలు కృసి చేస్తున్న పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిటికెల రాజలింగం, పెగడపల్లి రాజనర్సు, గుండబోయిన ఓదెలు, బెక్కం వీరేందర్, నారెడ్డి స్వరాజ్యం, బరిగెల కళావతి, రామగిరి రాజేశ్వరీ, కామెర రాజబాబు, సుందిళ్ల స్వామి తదితరులున్నారు.



## మృతుని నేత్రాలు సజీవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని టి2 437లో నివాసముండే ఓసిపి 1 ఉద్యోగి అరిగెల శ్రీనివాస్ తండ్రి లక్ష్మినారాయణ (90) గురువారం గుండెపోటుతో మృతి చెందగా, అతని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ పట్టణ అధ్యక్షుడు వెల్ది అనంత రాములు మృతుని కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించగా, వారు మృతుని నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ టెక్నిషియన్ ప్రదీప్ లక్ష్మినారాయణ నేత్రాలను సేకరించి ఐ బ్యాంక్‌కు పంపారు. ఇంటి పెద్దను కొల్పోయిన బాధలో కూడా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు నేత్రదాత భార్య లక్ష్మి బాయి, కొడుకు శ్రీనివాస్, కోడలు లావణ్య, అల్లుళ్లు జిల్లల తిరుపతి గౌడ్, కొప్పుల రవీందర్ గౌడ్, కూతుర్లు భూలక్ష్మి సుజాతలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారు నూక రమేష్, పట్టణ అధ్యక్షులు వెల్ది అనంత రాములు, పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, సభ్యులు ప్రవీణ్ అభినందించారు.

## టి2 క్వార్టర్స్‌ను సందర్శించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఐబి కాలనీలో గల టి2 క్వార్టర్స్‌ను ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యల గురించి స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తుల మేరకు గతంలోనే సందర్శించడం జరిగిందని, కానీ కొంత ఆలస్యం జరిగిందని, ఇక్కడ నెలకొన్న సమస్యల గురించి త్వరలోనే పరిష్కారం కనుగొంటామని, గతంలో వేసిన రోడ్డు మరమ్మత్తులు చేసేందుకు పనులు చేపట్టాలని, మురుగు నీటి డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం కొరకు శాశ్వత పరిష్కారానికై అన్వేషిస్తున్నామని తెలిపారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సివిల్ అధికారులకు జిఎం ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సివిల్ సూపర్ వైజర్ రాంచందర్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేష్, అక్బర్ అలీ తదితరులున్నారు.

# కోరుట్ల వార్త

## రేషన్ కార్డుల సర్వే పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని సంగెం గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జగిత్యాల అదనపు కలెక్టర్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేలను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ రామకృష్ణ, అగ్రికల్చర్ ఏఓ నాగమణి, ఆర్ఐ రాజేందర్‌రావు, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు..

## స్ట్రీట్ వెండర్ ఆక్ట్ అమలు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో స్ట్రీట్ వెండర్ ప్రొటెక్షన్ ఆఫ్ లీల్‌లీహడ్ అండ్ రెగ్యూలేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండర్ ఆక్ట్ 2014 ఆక్ట్ నంబర్ 7ఆఫ్ 2014ను అమలు చేయాలని జిల్లాలోని మున్సిపల్ కమీషనర్ అందరికి జిల్లా అడిషనల్ కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, మేఫ్మా శాఖ ప్రకారం అన్ని అమలు చేయాలని, స్ట్రీట్ వెండర్స్ గురించి సర్వే చేసి, రుణ సౌకర్యాలు కల్పించాలని, ప్రధానమంత్రి శ్రీనిధి పథకం కింద రుణాలు ఇప్పించాలని స్ట్రీట్ వెండర్స్‌కు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షాహెద్ మహ్మద్ షేక్, ఎండి.జాన్, సుభాన్, హైమద్, ముసబీర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు

కోరుట్ల, ప్రభాతవార్త



అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు గురువారం వార్డులో అర్హత గత లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరీ కొరకై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 10సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక, శారీరక దృఢత్వాన్ని క్రీడల వల్ల సాధించవచ్చు

-జిల్లా ఎస్పి అశోక్ కుమార్

-అట్టహాసంగా ప్రారంభం అయినా వార్షిక జిల్లా పోలీసు

-క్రీడలు రెండు రోజులపాటు కొనసాగనన్న క్రీడా పోటీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం నందు జిల్లాలోని నాలుగు బృందాలుగా ఉన్నటువంటి ఉంటూ చక్కటి పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్నటువంటి బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని క్రీడాకారులైనటువంటి వారు పరిట మైదానం చుట్టూ తిరిగి ఎస్పి గారికి అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు మాట్లాడుతూ.. మొదటగా క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు. ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ గారు ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. ముఖ్యంగా ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, రాములు ,రంగా రెడ్డి , ఏఓ శశికల, డి సి ఆర్ బీ, ఎస్ బి ఐ టి కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీ ఖాన్, సి.ఐ లు రాం నరసింహారెడ్డి, వేణుగోపాల్,రవి,కృష్ణారెడ్డి, నిరంజన్ రెడ్డి ,సురేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,రామకృష్ణ, వేణు మరియు ఎస్. ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువైద్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేసిన డివిహెచ్ఓ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస పశువైద్య ఉప కేంద్రాన్ని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్ ఎల్ మనోహర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా హాజరు పట్టికతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు పశువైద్య ఉపకేంద్రం ఆవరణ పరిశీలించడం జరిగింది ఆయనతోపాటు స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ అనిత ఎనిమిరేటర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు

## క్రికెట్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలో పాల్గొంటున్న మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ ఎలెవన్ క్రికెట్ జట్టు సభ్యులకు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ పది వేల రూపాయల విలువచేసే క్రీడా దుస్తులను అందజేయగా తండ్రి నర్సయ్య చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడలపై మక్కువ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విన్నర్స్ పాఠశాల కరస్పాండెంట్ అరవింద్, శరత్, జట్టు కెప్టెన్ బల్కం అనిల్ క్రీడాకారులు సజన్, ప్రవీన్, ప్రశాంత్ నాగరాజు, నవీన్, రాజు, ప్రమోద్ తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగా ల కోసం ఇంటర్వ్యూలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 18 న జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ తెలిపారు. ఈ మేరకు వారు గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరేట్ లోని ఉపాధి కల్పన ఆధికారి కార్యాలయంలో జరుగు ఇంటర్వ్యూలకు జిల్లాలోని యువత హాజరుకావాలని సత్తమ్మ వెల్లడించారు.

## పెన్షనర్ల వైద్య ఖర్చులపై ప్రభుత్వ వివరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ప్రభుత్వం నుంచి వైద్య ఖర్చులు పొందడానికి సంబంధించిన విషయంలో వివరణాత్మక ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసిందని ,ఆ వివరాలను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.పెన్షనర్లు ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ తీసికొని వైద్యఖర్చులను ఆ సంస్థ నుంచి పొంది తిరిగి ప్రభుత్వం నుంచి మెడికల్ రీయంబర్స్మెంట్ పొందవచ్చునా?అనే దానిపై క్లారిఫికేషన్ ఇవ్వాలని తమ అసోసియేషన్ సమర్పించిన వినతి పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి క్లారిఫికేషన్ ఇచ్చారని,ఆ మేరకు ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే ఆ సంస్థ నుంచి డబ్బులు పొంది ,తిరిగి ప్రభుత్వం నుంచి మెడికల్ రీయంబర్స్మెంట్ పొందవచ్చని,అయితే మొత్తం అయిన ఖర్చులు మించకూడదని ఆ వివరణ లో పేర్కొన్నట్లు హరి ఆశోక్ కుమార్ వివరించారు.

## ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలుస్తున్న వార్త పత్రిక

– నిజాలను నిర్భయంగా తెలిపే పత్రిక వార్త పత్రిక

– బీర్పూర్ మండల అధికారులు

ప్రభాతవార్త, బీర్పూర్ :



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో నూతన సంవత్సర వార్తాపత్రిక క్యాలండర్ ను మండల పరిషత్ ఆఫీసులో శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒగులా అజయ్ , పంచాయతీ రాజ్ ఈవో విశ్వేందర్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ దేవ ప్రసాద్, ఎంపీడీవో లచ్చాలు,ఎమ్మార్వో ముంతాజ్ బుద్ధిన్, ఎంఈఓ నాగభూషణం, డిటి శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీనివాస్, ఆర్.ఐ రాహుల్, ఎవో రాజ్ కుమార్, ఏఈఓ వినోద్,శిరీష, లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండల అధికారులు మాట్లాడుతూ బీర్పూర్ మండలంలో నిజాలను నిర్భయంగా తెలిపే పత్రిక వార్త పత్రిక అని , ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలుస్తూ ప్రజలలో చైతన్యాన్ని తీసుకు వస్తున్నారని వార్త కథనాల ద్వారా సమాజానికి మేలు చేయడంలో వార్త పత్రిక ముందు నిలుస్తుందని తెలిపారు.

# జగిత్యాల వార్త



## సౌదీ బాధితుడి గురించి స్పందించిన సీఎంఓ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వీసా గడువు ముగిసి సౌదీ అరేబియాలో చిక్కుకున్న జగిత్యాల పట్టణానికి చెందిన కుక్కల చిన్న భీమయ్యను ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని బ్యార్య గంగలక్ష్మి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి మెయిల్ ద్వారా చేసిన విజ్ఞప్తికి ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) స్పందించింది. సాధారణ పరిపాలన శాఖ ప్రవాసీ భారతీయుల విభాగం (జీఏడి ఎన్నారై) ముఖ్య కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, సౌదీ అరేబియా రియాద్ లోని భారత రాయబార కార్యాలయానికి ఖివైర్ మెసేజ్ఖి పంపారు. భీమయ్య కుమారుడు సునీల్ కు ఖిబోన్ మారోఖి (ఎముక మూలుగు) మార్పిడి చికిత్సకు దాతగా భీమయ్యను సౌదీ నుంచి అత్యవసరంగా తెప్పించాల్సి ఉంది. ఇదిలా ఉండగా కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఖిఎక్స్ఖి లో చేసిన విజ్ఞప్తికి రియాద్ లోని ఇండియన్ ఎంబసీ స్పందించింది. సౌదీ లోని సామాజిక సేవకులు గాజుల నరేష్, మీర్జా బేగ్, మహ్మద్ ఫారూఖ్ అహ్మద్ లు స్థానిక అధికారులతో, ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా మల్యాల వాస్తవ్యులు కరబూజ కిరణ్మయి ఈనెల 7వా తేదీన స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకు న్న మాజీ మంత్రివర్యులు జి రాజేశం గౌడ్ తో పాటు ప్రతాప్ గురువారం వారి నివాసంలో వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి . మరియు వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన బాయినర్ లక్ష్మణ్ రావు ఈనెల 13వ తేదీన స్వర్గస్తులైనారు. మాజీ మంత్రివర్యులు జి.రాజేశం గౌడ్తో పాటు సుధాకర్ రావు మాజీ జ్.పి.టీ.సి రామ్మోహన్ రావు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలపడం జరిగింది. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## చిపెల్లి రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణానికి చెందిన బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ చీపెల్లి రవీందర్ కుటుంబాన్ని గురువారం జిల్లా కేంద్రానికి చెందిన పలువురు నాయకులు పరామర్శించారు. బిజెపి నాయకులు చీపెల్లి రవీందర్ మాతృ యోగం చెందారు. ఆయన తల్లి గంగమ్మ (70) మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, యం పి డి ఓ కందుకూరి రవిబాబు, వివిధ పార్టీల నాయకులు ఏసిఎస్ రాజు, ముష్కరి బాలాజీ, మ్యాన మహేశ్, వీరబత్తిని అనిల్ కుమార్, మహ్మద్ రఫీ, ఆముద రాజు తదితరులు చిపెల్లి రవీందర్ ను పరామర్శించి ఓదార్చారు. కాగా రవీందర్ స్వగ్రామమైన కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో వారి తల్లి గంగమ్మ అంత్యక్రియలు నిర్వహించగా బంధుమిత్రులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రివర్స్ మార్టిగేజ్ సీనియర్ సిటీజన్లకు వరం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



సీనియర్ సిటిజెన్లకు పోషణ, ఆర్థికావసరాల కోసం రివర్స్ మార్టిగేజ్ ఒక వరం లాంటిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.పట్టణంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సీనియర్ సిటిజన్స్ అస్సోసియేషన్ శాఖ సమావేశ మందిరంలో ఖీరివర్స్ మార్టిగేజ్ ఖీఅనే వయోవృద్ధుల పోషణ కోసం బ్యాంకు నుండి అప్పు పొందే విషయంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. వయో వృద్ధుల పోషణ రక్షణ సంక్షేమ చట్టం 2007నియమావళి 2011 మేరకు తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని సంరక్షించకుండా ఉంటున్న వారి పిల్లలపై ఆ వృద్ధ తల్లిదండ్రులు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి ట్రిబ్యునల్ అధికారి అయిన మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు ఫిర్యాదు చేస్తే ఆ తల్లిదండ్రుల పేరిట పట్టా ఉన్న ఆస్తిని,బ్యాంకు లో రివర్స్ మార్టిగేజ్ చేయించి ప్రయోజనాలు పొందేలా చేస్తారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,డివిజన్ కార్యదర్శి సొడాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు మద్దెనపల్లి స్వామి కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల,గ్రామాల సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని వలు వార్డులలో గురువారం పారిశుద్ధ్య పనులను కమిషనర్ మోహన్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికులు మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, మరుసటి రోజు ట్రాక్టర్ ద్వారా లిఫ్ట్ చేయాలని, ప్రజలు తడి చెత్త పొడి చెత్తను మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని మురికి కాల్వలో గాని రోడ్డుపై గాని పోసి అపరిశుభ్రం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ , పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మొదలైన భూముల గుర్తింపు ప్రక్రియ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఆదేశాలు అనుసారం మండల కేంద్రంలో గురువారం సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా సాగుకు యోగ్యం కాని లే అవుట్ లు గా మరల్చిన భూములు, ఇల్లుగా కాలనీ లుగా మారిన భూములు, మైనింగ్ లో ఉపయోగిస్తున్న భూములు, పరిశ్రమలు నెలకొల్పిన భూములు, ప్రభుత్వము సేకరించిన భూములు, గుట్టలు కొండలు వంటి పట్టాలు కల్గిన భూములు గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ రఘువరన్ పరిశీలించాడు. కార్యక్రమం మండలం లోని అన్ని గ్రామాల్లో 19 వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రాజ్ కుమార్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఆర్ ఐ.రేవంత్ రెడ్డి, మండల విస్తీర్ణ అధికారి వినోద్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలించిన ప్రత్యేక అధికారి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే, రైతు భరోసా సర్వేలను ఇబ్రహీంపట్నం మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ పిడి రఘువరన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు వర్షకొండ గ్రామంలో జరుగుతున్న సర్వేలను పరిశీలించి పలు సూచనలను చేశారు. అలాగే ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు.

## మాజీ శాసన సభ్యురాలు కొమిరెడ్డి జ్యోతి దేవి శ్రద్ధాంజలి ప్రతిని అందజేసిన స్థానిక ఎమ్మార్వో

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెట్పల్లి శాసనసభ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి దేవి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించిన నిరుపమాన సేవలను స్మరించుకుంటూ ఇటీవల తెలంగాణ శాసనసభ జ్యోతి దేవి మృతి పై కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. ఘనంగా నివాళులర్పించి,, శ్రద్ధాంజలి ఘటించారు. కాగా సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ. ఈ మేరకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అట్టి శ్రద్ధాంజలి ప్రతిని మెట్పల్లి స్థానిక ఎమ్మార్వో చేతుల మీదుగా గురువారం ఆమె తనయులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లకు మెట్పల్లి లోని వారి నివాసంలో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అబ్దుల్ హఫీజ్, పొట్ట రాజేశ్వర్, పార్టీ, పట్టణ మైనారిటీ కమిటీ అధ్యక్షుడు అక్తర్ జానీ, నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, పట్టణ కౌన్సిలర్ ఎండి షాకీర్, మాజీ సర్పంచ్ బత్తుల ప్రసాద్, బాశెట్టి హరీష్, దోనోజ్ వెంకటేష్ ,తాండ్ర నర్సయ్య, దాసరి బాబు తదితరులు పాల్గొన్నారు

## ఐఎంఏ అధ్యక్షుడిగా గంగాసాగర్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:







ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్‌పల్లి అధ్యక్షుడిగా డాక్టర్ జె. గంగాసాగర్ తో పాటు కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు.జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి రవి, ట్రెజరర్ గా నిర్మల్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ అమరేశ్వర్ ,సంయుక్త కార్యదర్శి రమేష్ రెడ్డి, ఐఎంఏ మహిళ ప్రతినిధిగా డాక్టర్ రాజ్యలక్ష్మి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా జాకబ్ కిరణ్ కుమార్, సెంటర్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ త్రిలోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సాయి కృష్ణ ,డాక్టర్ సాగర్ పటేల్, డాక్టర్ సదానందం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే నూతనంగా నియమకమైన కార్యవర్గాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంగాసాగర్ మాట్లాడుతూ.. తనను ఐ ఎం ఏ అధ్యక్షునిగా, కమిటీ సభ్యులుగా ఏకగ్రీవ ఎన్నిక చేసిన ఐఎంఏ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసెన్నూ.. పట్టణ పరిసర గ్రామాల ప్రజలకు అన్ని విధాల వైద్య పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

మెట్‌పల్లి వార్త

## ప్రభుత్వ విప్ పరామర్శ

న(ప్రభాతవార్త కథలాపూర్:



ఇటీవల మరణించిన కథలాపూర్ మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన గుంటుక పరుశరాములు కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి.. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.. అనంతరం నాయ కులు, ప్రజలతో ప్రభుత్వ విప్ చాయ్ తాగు తూ మండల పరిధిలోని పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయత నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సమాజ అబివృద్ధిలో పత్రికల పాత్ర కీలకం

-డీఎస్పీ రాములు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



సమాజ అభివృద్ధి లో పత్రికల పాత్ర ఎంతో కీలకమని మెటుపల్లి డీ ఎస్పీ ఏ. రాములు పేర్కొన్నారు. పట్టణంలో ని పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఖీవార్తఖీతెలుగు జాతీయ దినపత్రిక 2025 సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, వాటి పరిష్కారానికి పత్రికల ద్వారా తెలియచేస్తూ పాత్రికేయులు కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్,సీనియర్ పాత్రికేయులు సొడాల కమలాకర్, అలాల శంకర్,ఖీవార్తఖీ మెటుపల్లి డివిజన్ ఆర్సీ ఇంచార్జి బిజ్జారపు నవీన్,పాత్రికేయులు రుద్ర రాంప్రసాద్, రాసమొల్ల చంద్రశేఖర్, కోరుకంటి విజయ్ లు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

-డిఆర్డీవో రఘువరన్

మెటుపల్లి, ప్రభాతవార్త:



నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా నిర్వహించాలని డిఆర్డీవో రఘువరన్ అన్నారు.మండలం లోని వెల్లుల్ల,బండ లింగాపూర్ గ్రామాల్లో రేషన్ కార్డుల సర్వేను గురువారం డిఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసి, సర్వే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే నర్సరీ సందర్శించి, మొక్కల పెంపకం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వున్నారు.

# ప్రజా క్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

ప్రభాతవార్త, జనవరి 16 ఇల్లంతకుంట:



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మరో నాలుగు కొత్త పథకాలను ఈ నెలాఖరులోగా అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని జంగారెడ్డిపల్లె గ్రామ శివారులో ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆయన గురువారం పాల్గొన్నారు . స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పథకాల అమలుకు ప్రభుత్వం పూనుకున్నదని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలుకు శ్రీకారం చుట్టనున్నదన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందన్నారు. అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించడం జరుగుతుందని, రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున నగదు అందిస్తామన్నారు. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీచేస్తామన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధి దారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యమహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, కె.మల్లేశం పాల్గొన్నారు.




## రామలింగేశ్వర స్వామి రథోత్సవములో మాజీ ఎమ్మెల్యే

ప్రభాతవార్త ,జనవరి 16 ఇల్లంతకుంట:



మండలం లోని రామలింగేశ్వర స్వామి జాతరలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ గురువారం పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ రసమయి ని సన్మానించింది . రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి ప్రతి సంవత్సరం మండల ప్రజలే కాకుండా, వివిధ జిల్లాల నుండి వచ్చి ఆ స్వామి వారిని దర్శించుకుంటారని కాబట్టి ఇక్కడ ఆలయ అధికారులు, ఆలయ కమిటీ, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలకు ,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి , పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఉన్నారు .

## కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నేతలు

మండలానికి కోటి 75 లక్షలు నిధుల మంజూరుపై హర్షం.

.తంగళ్ళపల్లి,జనవరి 16,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలానికి పలు అభివృద్ధి పనుల కోసం రూ.కోటి 75 లక్షల నిధుల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రమంత్రి బండి సంజయ్ చిత్రపటానికి మండల బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ ఎం ఆర్ జి ఎస్ నిధులు నిధుల నుండి మండలానికి కోటి 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం పట్ల బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు,ఉపాధ్యక్షులు ఇటుకల రాజు,మహేందర్,జనరల్ సెక్రెటరీ కాశీ చరణ్,మహిళా అధ్యక్షురాలు కోడం భవిత,సోషల్



మీడియా కన్నె అరుణ్ కుమార్,బీజేవైఎం మండల అధ్యక్షుడు కొసిని వినయ్,అమర్ కొండరాజు, శీను, బాల మల్లేశం, రాజు,మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు..

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రజిత**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్యాధికారిని రజిత అన్నారు. జిల్లా వైద్యాధికారిని కార్యాలయంలో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ వో మాట్లాడుతూ జిల్లా మొదటి కాన్పు లోనే సాధారణ ప్రసవాలు చేయాలని, సి సెక్షన్ తగ్గించాలని సూచిస్తూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము నిబంధన అనుసరించి ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహించాలని అన్నారు.పి సి పి ఎన్ డి టి యాక్టులో రేడియాలజిస్ట్ పేర్లను సర్టిఫికెట్లు పొందుపరచాలని నిబంధన అనుసరించి రికార్డులు అందు బాటులో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో పిఓఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలి ,జిజిహెచ్ సూపరింటెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ , డాక్టర్ పెంచలయ్య, డి సి హెచ్ డాక్టర్ ఎం సుగుణ గనకలజిస్ట్, డాక్టర్ నైమా , డాక్టర్ శోభారాణి, డాక్టర్ లీల శిరీష, డాక్టర్ ఉమా, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పారదర్శకంగా అర్హులను గుర్తించాలి

**- మండల ప్రత్యేక అధికారి రఘువేందర్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హులను పారదర్శకంగా గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి రఘువేందర్ కోరారు. గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కు సంబంధించి ప్రతి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో భూభారతి నుంచి వ్యవసాయ యోగ్యమని కానీ భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుండి సదరు లబ్ధిదారులను తొలగించి, అర్హులైన వారిని గుర్తించి వారికి రైతు భరోసా కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు లో అర్హులకు అందే విధంగా లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించాలని ప్రభుత్వ విధి విధానాలు అవగాహన కల్పించారు. మండల పరిధిలో ఎంపీడీవో మరియు గ్రామ పర్యవేక్షణ టీం గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి వారికి మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 23 లోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. సమావేశంలో తాసిల్దార్ లగిశెట్టి భూపతి, ఎంపీడీవో అనుముల రాజేందర్, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, ఏపీవో అరుణ, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ లతోపాటు మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రాములోరి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా దుబ్బాక రమేష్

తంగళ్ళపల్లి,జనవరి 16, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శ్రీ సీతరామస్వామి ఆలయ కమిటీ ( రాముల బండ) చైర్మన్ గా దుబ్బాక రమేష్ ఎన్నికయ్యారు.ఆలయ కమిటీ క్యాషియర్ గా కొత్తపెల్లి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా తుపాకుల సత్తయ్య,గీసా నర్సయ్య, కందుకూరు పర్శయ్య,పబ్బతి లింగారెడ్డి, కోమిటి రాజిరెడ్డి,అసరి బాలరాజు,తాలపెల్లి శ్రీనివాస్,మాదారపు సత్తయ్య,కాపరవేణి మల్లయ్య, బోల్గం శ్రీనివాస్,ఉడుతల తిరుపతి,బోల్గం సతీష్, మొగిలి కర్ణాకర్,ఇట్టిరెడ్డి శ్రీనివాస్,పబ్బతి కృష్ణారెడ్డి, ఉమేష్ గౌడ్ లు నియమకమయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దుబ్బాక రమేష్ మాట్లాడుతూ రాములబండ జాతరను వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడూరి భాస్కర్ గౌడ్, పబ్బతి విజేందర్ రెడ్డి,మాట్ల మధు,నర్రా సతీష్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన బాణాల రమేష్ గ్రామంలోని మూల వాగు నుంచి అక్రమంగా తన ట్రాక్టర్ తో ఇసుకను తరలిస్తుండగా ఎస్ఐ కె.ప్రశాంత్ రెడ్డి పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న బాణాల రమేష్ పై కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషి

**- కాంగ్రెస్ పార్టీ మహిళా**

**జిల్లా అధ్యక్షురాలు కామిని వనిత నియామకం**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కామిని వనిత అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కామిని వనిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కామిని వనిత మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ రెండోసారి మహిళా అధ్యక్షురాలిగా నియమించినందుకు అధిష్టానానికి,నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి, మహిళల సమస్యలపై నిరంతర పోరాడతానని అన్నారు.

# మత్తు పదార్థాల నుంచి విద్యార్థులను కాపాడాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో గురువారం వర్చువల్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు.



ఏవైనా అనుమానాలు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు సర్వేను పూర్తి చేయండి : కమీషనర్



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** నగర వ్యాప్తంగా రేషన్ కార్డుల సర్వేను రేపటి లోగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండు సర్వేల పై సలహాలు సూచనలతో ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం రేషన్ కార్డుల ఎంక్వైరీ ని రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 3840 కొత్త రేషన్ కార్డుల జాబితాలో 2140 లబ్దిదారుల ఫీల్డ్ లెవల్ ఎంక్వైరీ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగితా 1700 లబ్దిదారుల జాబితా లిస్టును రేపు పూర్తి చేసేలా చర్యలు తీస్కోవలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పెండింగ్ లేకుండ శనివారం వరకు పూర్తి చేసేలా చర్యలు తీస్కోలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉన్న వాటి గల కారణాల వివరాలను పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. మరో వైపు డివిజన్ లలో వార్డు ఆఫీసర్ల కోసం వార్డు ఆఫీసులు ఏర్పాటు చేసేలా డివిజన్ వారిగా డీఈలు చర్యలు తీస్కోని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, డీఈ ఓం ప్రకాష్, లచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆర్వో సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదిహేడు గ్రామాలకు చెందిన ప్రజలకు వివిధ రకాలైన వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఓపీ మొదలుకొని రక్త పరీక్షలతో బాటు అవసరమైన ఇతర పరీక్షలు కూడా చేయించుకోవచ్చు. ముఖ్యంగా మహిళలు గర్భధారణ మొదలుకొని ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు, కావల్సి న మందులతో బాటు ఆరోగ్యవంతమైన సాధారణ ప్రసవాలు చేసే వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఆసుపత్రిలో ఉన్నారు. ఇందులో భాగంగా బుధవారం రోజున చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన పందిపెల్లి శివాంజలి అనే మహిళ రెండవ కాన్పు కొరకు చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారని నార్మల్ డెలివరీ అనంతరం పండంటి బాబు జన్మించారని, శిశువు, తల్లి క్షేమంగా ఉన్నారని డాక్టర్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. వీరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాలైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నార్మల్ డెలివరీ వలన మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఇందులో స్టాఫ్ నర్స్ సునీత, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, ఏఎన్ఎం మమత, ఆశ కార్యకర్త నిర్మల, స్వరూప తదితరులు పాల్గొన్నారు. నార్మల్ డెలివరీ అవటంలో కృషి చేసిన వైద్య సిబ్బందికి, డాక్టర్కు బాలింత తల్లి సుజాత కృతజ్ఞతలు తెలిపింది. కార్పోరేట్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో లభ్యం అవుతున్నట్లు హర్షం వ్యక్తం చేసింది.



# ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**శంకరపట్నం, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ప్యాసింజర్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు కనకం కుమారస్వామి ఆధ్వర్యంలో ముత్తారం కన్నాపూర్ ఆటో డ్రైవర్ల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా గౌరవాధ్యక్షుడు కటిక బచ్చన్న యాదవ్, కార్యదర్శి పిట్టల సమ్మయ్య హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన ఆటోలు కొనుగోలు చేయడానికి 80 సబ్సిడీ అందించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన ఆటో కార్మికునికి రూ. 6వేల పెన్షన్, బీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం యుగగ్రీవంగా ఎన్నిక జరిగింది నూతన అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కనకం మొగిలి, ప్రధాన కార్యదర్శిగా కనకం తిరుపతి, కార్యదర్శి దేవునూరి కుమార్, కోశాధికారిగా మంద కుమార్ ప్రచార కార్యదర్శిగా కాటం సంపత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దేవునూరి రాజు, పిల్లి సంపత్, నాంపెల్లి సదయ్య, మధువేణి ఓదెలు, ఉద్యమని తిరుపతి కనకం పోచయ్య సన్నపు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. . ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ మండల మాజీ అధ్యక్ష, కార్యదర్శులు, ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.



## రైతు భరోసా పథకంలో భాగంగా

# అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



**చిగురుమామిడి, ప్రభాతవార్త :**ప్రభుత్వం త్వరలో రైతులకు అందించబోవు రైతు భరోసా పథకంలో భాగంగా గురువారం రోజు నుండి ఈ నెల 20తేదీ వరకు వ్యవసాయ యోగ్యం కాని భూములను వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది, అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నట్లు వ్యవసాయ అధికారి రాజుల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ మొదటగా ముల్కనూర్, కొండాపూర్, ఇందుర్తి గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిగిందన్నారు. మిగిలిన గ్రామాల సర్వే తర్వాత ఈ నెల 21నుండి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి తుది జాబితా ప్రకటించి ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుందని, ఇదే నెల 26వ తేదీ నుండి రైతు భరోసా పథకం అమలు అవుతుందని వ్యవసాయ అధికారి రాజుల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రణయ్, సాయి, సతీష్, రెవెన్యూ ఆర్ఐలు అరుణ్కుమార్, తారామణి, జూనియర్ అసిస్టెంట్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్

## వాహనదారులకు జరిమానా



**శంకరపట్నం, ప్రభాత వార్త :**మండల కేంద్రంలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో భాగంగా 9 మంది వాహనదారులపై కేసు నమోదు చేసి గురువారం కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 9 మందికి 11 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా

# కర్ర సత్యప్రసన్నరెడ్డి



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త :** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కర్ర సత్య ప్రసన్న రెడ్డికే మరోసారి అధ్యక్ష పదవి దిక్కింది. గాంధీ భవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా అంబ తెతుల మీదుగా సత్యప్రసన్న రెడ్డి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత కోచింగ్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బిసి, ఎస్, ఎస్టి అభ్యర్థులకు ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న వారికి ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు www.tgbcstudycircle.cgg.gov. in దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ను సంప్రదించవచ్చన్నారు.

# అర్హుల ఎంపిక సర్వే పూర్తి చేయాలి

## పంచాయతీల్లో పథకాలకు అర్హుల జాబితా ప్రదర్శించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలుకు అర్హుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అర్హుల జాబితాను గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటించి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా సర్వేలను పరిశీలించారు.రైతు భరోసా సర్వే ఏ విధంగా చేస్తున్నారని ఏఈఓను, కొత్త రేషన్ కార్డు సర్వే గురించి గ్రామ కార్యదర్శిని పలు వివరాలు అడిగారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలకు ఎంపికైన అర్హుల జాబితాను గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుండి తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు. సాగుకు యోగ్యం లేని భూములను, వివిధ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను, నాలా కన్వెన్షన్ చేసిన భూములు, లేఅవుట్ ఉన్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూములు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు వంటివి రైతు భరోసా నుండి తొలగించాలని స్పష్టం చేశారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ పరిస్థితులను పరిశీలించి అర్హులకు మాత్రమే రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనింగ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఉన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే



**శంకరపట్నం,,ప్రభాతవార్త:** ప్రభుత్వం పేద ప్రజల కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని అర్హులైన వారు లబ్ధిపొందాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చిక్కులను పంపిణీ చేస్తామని ముందస్తుగా అధికారులకు సమాచారం అందించిన వారు రైతు వేదికను అశుభ్రంగా ఉండడం వలన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మాయిల పెళ్లిళ్లకు తల్లిదండ్రులకు భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ ఆర్థికంగా సహాయం అందిస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. 19 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బత్తుల భాస్కర్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగాని బస్వయ్య గౌడ్ , హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మత్స్య గిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, పార్టీ నాయకులు బొజ్జ చంద్రమోళి, ఎండి షారుక్, హసాముద్దీన్, బండారి తిరుపతి, ఎంపిటిసి ఏ. అనిల్ కుమార్,బాడిశం శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య, నాయిని రమేష్, గొట్టే మధు,ఆరిఫ్, సయ్యద్ ఆవిద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి






**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శ్రీలక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధం లోపించకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు.ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను దారి మళ్లించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫైరింజన్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓ వెంకటరమణకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్, విటమిన్ సీ మాత్రలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద చేసే ఉచిత వైద్య పరీక్షల గురించి భక్తులకు తెలిసేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. డెకరేషన్ కోసం చెట్లను తొలగించవద్దని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి సేవ చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నట్లు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ కలెక్టర్ కు వివరించారు. భక్తులకు రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్పేయి, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, దేవాదాయ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## 20వ డివిజన్‌లో పర్యటించిన కమీషనర్



**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభా తవార్త:** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా గురువారం 20వ డివిజన్‌లో కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ పర్యటించారు. ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక కార్పోరేటర్ తుల రాజేశ్వరి బాలయ్యతో కలిసి ఆరెపల్లిలో కాలనీల లో పాదయాత్ర చేశారు. స్థానికంగా కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం డివిజన్ లోని పారిశుధ్యం పనులను కూడ తనిఖీ చేసి పరిశీలించారు. అభివృద్ధి పనుల వేగవంతం, డివిజన్ పరిశుభ్రత పై అధికారులకు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... 20 వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు చేసేందుకు ప్రపోజల్ ఉన్న వాటికి ఎస్టిమేట్ చేసి, సమర్పించాలన్నారు. మరో వైపు ఆరెపల్లిలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరిగేలా ఎస్సైలు, జవానులు చర్యలు తీస్కోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు డివిజన్ లలోని ఓపెన్ డ్రైనేజీల్లో సిల్టును తొలగించాలన్నారు. డ్రైనేజీల వెంబటి ఉన్న కలుపు మొక్కలు, చెత్త చెదారం లేకుండ శుభ్రం చేయాలని కోరారు. డివిజన్ లో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయడంతో పాటు తడి పొడి చెత్త సెగ్రిగేషన్ తప్పకుండ చేసేలా అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. డివిజన్ రోడ్లను ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్మికులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్, ఎస్సైలు జవానులు పాల్గొన్నారు.

## "ఆరోగ్య మహిళ" క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, వార్డుల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సదాశివపల్లి కూడలిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. క్యాంపునకు హాజరైన మహిళలతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరు నెలల తరువాత మళ్లీ ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాలు, వార్డులలో క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబ సంరక్షణ

## -- మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

మహిళలు ఆరోగ్యంమే కుటుంబానికి సంరక్షణ అని హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ బస్తీ దవఖాన ఆవరణలో ఆరోగ్య మహిళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతంలోని సుమారు 50 మంది మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుటుంబంలో మహిళల పాత్ర ముఖ్యమని, వారు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంను ప్రతి మహిళ వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా లబ్ధి పొందాలన్నారు. హుజూరాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం మరింత బాగుంటుందని, అందువల్లనే ప్రతి గురువారం మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రతి ఒక్క మహిళకు వ్యక్తిగత శ్రద్ధ అవసరమని అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ మధు, డాక్టర్ జరీనా, డాక్టర్ గీత లు మహిళలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, ఉజ్మా నూరిన్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, హెచ్ఈఓ విజేందర్ రెడ్డి, చుక్కయ్య, అనిత, రవి, సత్యం, సునీత, వసంత తదితరులు పాల్గొన్నారు.



# సాగుకు యోగ్యం కానీ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని సైదాబాద్, విలాసాగర్ గ్రామాల పరిధిలో గల సాగుకు యోగ్యం కానీ భూములను గురువారం వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాలలో గురువారం నుండి సాగుకు యోగ్యం కాని భూములను సర్వే చేసి గుర్తించడం జరుతున్నదని మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ అన్నారు. క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సాగుకు యోగ్యం కానీ భూములను 21 వ తేదీ నుండి జరుగు గ్రామ సభలలో ప్రదర్శించి తీర్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మడిపల్లి, బిజిగిరి షరీఫ్, తనుగుల, వావిలాల గ్రామాలలో శుక్రవారం క్షేత్ర పరిశీలన జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్, ఆర్ఐ లు ఎండి. నదీమ్, గడ్డం శంకర్, ఏఈఓ లు అచ్యుత్, రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ ప్రదర్శనను విజయవంతం చేయండి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, హన్మకొండ జిల్లా ఇంచార్జ్ మంద రాజు మాదిగ హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుందన్నారు. ఈ మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 20న జిల్లా కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ మహా ప్రదర్శన జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.



# మండల అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది


## -- మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

కమలాపూర్, ప్రభాత వార్త:

మౌలిక వసతులు, సంక్షేమ పథకాలపై దృష్టి సారించి మండల అభివృద్ధికి బిజెపి కృషి చేస్తుందని భాజపా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆయన అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాజపా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ.... గతంలో మాజీ ఎమ్మెల్యే, మంత్రి ఈటల రాజేందర్ మాదిరిగానే మండల అభివృద్ధికి పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని శ్రీనివాస్ తెలిపారు. అలాగే మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 1.17 కోట్లు కేటాయించిన స్థానిక ఎంపిపి బండి సంజయ్ కుమార్ కృషి అభినందనీయమన్నారు. అదనంగా మండలం నుండి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా అభివృద్ధి కార్యక్రమాలకు మరో రూ. 85 లక్షలు కేటాయిస్తానని సంజయ్ కుమార్ హామీ ఇచ్చారని శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాగే ఉప్పల్ నుంచి కందుగుల ఎస్సీ కాలనీ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఎంపి రూ. 2.20 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన ప్రకటించారు. ఉప్పల్‌ను మండల కేంద్రంగా చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడమే ఉదాహరణగా, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేస్తోందని శ్రీనివాస్ విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇలాంటి పార్టీలకు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బండి కోటేశ్వర్, భోగి భిక్షపతి, భూపతి ప్రవీణ్, పుస్కూరి రాంబాబు, ఎండి. రాజ్ మహ్మద్, జెట్టి సారంగాపాణి, చిట్టి సుందరయ్య, మీడిపెల్లి రాజు, పబ్బు సుభాష్, మారపెల్లి రాజు, చేరాల రాంబాబు, గుర్రం సురేష్, ఎగ్గోజు శ్రీనివాస్, చోటేమియా, నాగవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



# అతివేగం ప్రమాదకరం....

## -- ఎంవిఐ కంచి వేణు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

అతివేగం ప్రమాదకరం అని, ముందుగా బయలుదేరి క్షేమంగా గమ్యాన్ని చేరాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ వాహనాలు నడపకూడదని రహదారుల పై వాహనాలు నడిపే వారికి, వెళ్లే వారికి రహదారి భద్రతా నియమాల పట్ల అవగాహన అవసరమని హుజూరాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని



మోటార్ క్యాబ్ ఓనర్లు, డ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ను గమనించి సహనంతో దాటాలని, క్షేమంగా చేరుటకు ఏకైక మార్గం అని, డ్రైవర్ల తమ పక్కన ఎవరిని ఎక్కించుకోకూడదని, అతివేగం ప్రమాదకరం అని గుర్తుంచు కోవాలని అన్నారు. మలుపులు రద్దీగా ఉండే ప్రదేశాలలో వాహనాన్ని నెమ్మదిగా నడపాలని, సరియగు హారన్ ఉపయోగించాలని, రాత్రి సమయంలో ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు హెడ్ లైట్ డిప్ చేయాల న్నారు. నిర్ధారిత స్థలంలో వాహనములను పార్కు చేయాలని, రాత్రి వేళలో వాహనాన్ని నిలిపినప్పుడు పార్కింగ్ లైట్స్ తప్పనిసరిగా వేయాలని ఆయన వివరించారు. వాహనము నడిపేటప్పుడు పక్కవారితో సంభాషించకూడదని, వాహనము మలుపు తిరిగినప్పుడు, నిలుపుకున్నప్పుడు చేతితో సరైన సంకేతాలు ఇవ్వాలని, పరిమితి మించి మోటార్ క్యాబ్ లో ప్రయాణికులను తీసుకువెళ్లకూడదని అన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ గుర్రం శ్రీకాంత్, మోటార్ క్యాబ్ డ్రైవర్లు, ఓనర్లు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో వాలీబాల్ క్రీడాకారులకు గ్రామ యువకుడు పెంచాల మహేష్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్ క్రీడలో గ్రామానికి మంచి పేరు తేవాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్



ప్రభుత్వం చేపట్టిన 4 పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితాను శనివారం గ్రామపంచాయతీల లో ప్రదర్శించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ శ్రీ హర్ష మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంగపేట గ్రామంలో, జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా సర్వేలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం వరకు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. శనివారం ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని, కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారురాళ్ల రప్పలు ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలో లోని యు. పి. హెచ్. సి. ఆకస్మికంగా తనిఖీ చేసి డెలివరీలు పెంచాలని, ఎన్సిడి, ఆభ కార్డులు ఈనెల 31 లోపు పూర్తి చేయాలని, వైద్యులు సమయపాలన పాటించాలని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మండల , తహసీల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహన్ చారి మండల వ్యవసాయ అధికారి నాగార్జున డాక్టర్ మహేందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గత పాలనలో అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించారు

**-కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

గత పాలనలో అభివృద్ధిపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని పూ సాలలో 13వ వార్డులో గురువారం ప్యాకేజీ 8 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి 38 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే నాలుగు సీసీ రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాల్లో సుల్తానాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో రూ.15 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్టు అన్నారు. అవినీతికి తావు లేకుండా నాణ్యతతో అభివృద్ధి పనులు చేయాలని ,మరో ఆరు మాసాల్లో ఈ పనులు పూర్తవుతాయని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఈ పనులు ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో పట్టణ రూపురేఖలను మార్చే అనేక అభివృద్ధి పనులను



చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిరి మహేందర్, దామోదర్ రావు, వేగోళం అబ్బయ్య , సిద్ద తిరుపతి, కిషోర్ , దున్న పోతుల మధుకర్ , సముద్రాల విష్ణు, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురి కాలనీకి చెందిన తొప్పెట్ల సౌజన్య అనే నిరుపేద విద్యార్థినికి చదువు కోసం 7వేల రూపాయల ఆర్థిక సహాయం, ఆమె తల్లి పెద్ద కర్మ కోసం 50 కిలోల బియ్యాన్ని విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం అందజేశారు. సౌజన్య తల్లి తొప్పెట్ల కమల ఇటీవల మృతి చెందింది. తండ్రి డయాలసిస్‌తో బాధ పడుతున్నాడు. వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి స్పందించి ఈ సహాయం సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కోలాట కళాబృందం కళాకారులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం రైల్వే ట్రాక్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరుతూ సంధ్య కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్‌కు, రైల్వే అధికారి ఓఎస్ చీఫ్ స్వామికి సిఐటియు అనుబంధ తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్ట్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.రామాచారి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన పిఎఫ్ అమలు కానీ మూలంగా ప్రమాదం సంభవిస్తే కార్మికుని కుటుంబానికి రావాల్సిన నష్టపరిహారం, పెన్షన్ లాంటి సౌకర్యాలు కోల్పోతాడని, ఈఎస్ఐ అమలు కానీ మూలంగా అనారోగ్య భారిన పడినప్పుడు కార్మికుడు, కుటుంబ సభ్యులు ఈఎస్ఐ వైద్య సౌకర్యం పొందలేకపోతున్నాడని, ప్రైవేట్ వైద్యం చేసుకోవడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. కార్మికుల, వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చట్టబద్ధమైన పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.బిక్షపతి, మాచర్ల అశోక్, కె.తిరుపతి, ప్రదీప్ తదితరులున్నారు.

## ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 18న గోదావరిఖనిలోని స్నేహ సాహితి గ్రంథాలయంలో జరిగే ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీలో గురువారం సదస్సుకు సంబంధించి గోడ ప్రతులను నాయకులు దాముఖ లచ్చన్న ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి, 4 కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, పోస్టల్ శాఖ, ఎయిర్ లైన్స్, ఎయిర్ ఫోర్స్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసిందని, సింగరేణి, విశాఖ ఉక్కు లాంటి పరిశ్రమలు ప్రైవేట్ పరం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పోరాట ఉధృతిలో భాగంగానే ఈ నెల 18న గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, వెంకన్న, శంకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ప్రభాతవార, ఎలిగేడు:



గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో భాస్కరరావు ఎంపీ ఓ ఆరిఫ్ హుస్సేన్ లు అన్నారు గురువారం ఎలిగేడు నర్సాపూర్ నారాయణ పల్లి గ్రామాల్లో పర్యటించి రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని సూచించారు నర్సరీలను పరిశీలించి విత్తనాలు నాటి వాటిని పర్యవేక్షించాలన్నారు వీరి వెంట టి ఏ రంజిత్ పంచాయతీ కార్యదర్శులు లలితా పావయ్య అంజలి లతోపాటు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై రెవెన్యూ, వ్యవసాయ అధికారుల తనిఖీ

ఓదెల ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 పథకాల లో భాగంగా అందులో రైతు భరోసా పథకం లో రెవెన్యూ అలాగే వ్యవసాయ అధికారులు బృందాలు గా ఏర్పడి ఓదెల మండలంలోని కొలనూర్, ఓదెల, కనగర్తి, గుంపుల, పోతకపల్లి గ్రామాల్లో పంట సాగు కి యోగ్యం కానీ భూముల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ , సాగు కు యోగ్యం కానీ రాళ్ళు రప్పలు రోడ్స్ గుట్టలు నాలాలు వంటి సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు చేస్తున్నామని అదేవిధంగా ఈ నెల 20 వ తేదీ వరకు వివిధ గ్రామాల్లో సాగు కి యోగ్యం కానీ భూముల గుర్తింపు, చేయటం 21 వ తేది నుండి 24 వ తేది వరకు గ్రామ సభల్లో సమావేశం నిర్వహించి గ్రామ సభ ఆమోదం తరువాత ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ బి యాకన్న మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ , తనిఖీల బృందం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త :



మండలంలోనిమంగపేట ,వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం టీబీ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో టీబీ వ్యాధి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది ,వచ్చిన వ్యాధిని నయం చేసుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మందులు ఎలా వాడాలి అనే విషయాన్ని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం తెమడ పరీక్షల కోసం గ్రామస్తుల వద్ద నుంచి శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్, హెచ్ఈ ఓ ఆరేపల్లి లక్ష్మణ్, ఎమ్ ల్ హెచ్ పి అమృత భవాని, ఏఎన్ఎం చాగంటి శైలజ, ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**34 పరీక్ష కేంద్రాల ఏర్పాటు ..**
**ప్రవేశ పరీక్ష రాయనున్న 6806 మంది విద్యార్థులు**
**..దళారులను నమ్మవద్దు**
**..పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహణ**
**..ప్రిన్సిపాల్ పి మంగతాయారు**





చొప్పదండి ప్రభాతవార్త చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లను పూర్తి చేసామని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పి మంగతాయారు తెలిపారు ఈ ప్రవేశ పరీక్ష ఈనెల 18న శనివారం ఉంటుందని అన్నారు ఉదయం 10 గంటల వరకు విద్యార్థులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు నవోదయలో 80 సీట్లను భర్తీ చేసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6806 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు ఈ ప్రవేశ నిర్వాణ కోసము ఉమ్మడి జిల్లా లో 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి లో 111 మంది విద్యార్థులు సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ లో 264 మంది విద్యార్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో 115 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని రామగుండం గర్రెపల్లి మంథని కేంద్రాలలో 1028 మంది విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాలలో సిరిసిల్లలో మూడు పరీక్ష కేంద్రాలు వేములవాడలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిలో 954 మంది విద్యార్థులు ప్రవేశపరీక్ష రాయనున్నారు కరీంనగర్ జిల్లాల్లో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా చొప్పదండి పట్టణంలో నూతనంగా రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇక్కడ 2105 మంది విద్యార్థులు జగిత్యాల జిల్లాలో మల్యాల లో ఒక సెంటరు మెట్పల్లిలో రెండు సెంటర్లు కోరుట్లలో ఒక సెంటరు ఏర్పాటు చేయగా వీటిలో 2239 మన విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాయనున్నారు ఈ ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఎక్కడ కూడా ఇలాంటి పైరవీలకు తావు ఉండదని తేల్చి చెప్పారు పరీక్ష కేంద్రాలలో వైద్య సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు అనంతరం పరీక్ష కేంద్రాల నిర్వాహకులకు సిబ్బందికి ఓరియంటేషన్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి విద్యాధికారి అశోక రెడ్డి పలుర్ సిబ్బంది పాల్గొన్నారు పోలీస్ బందోబస్తు మధ్య ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సమయానికి ముందుగానే చేరుకోవాలని కోరారు

# నీతి నిజాయితీలకు నిదర్శనం మేడిపల్లి సత్యం

**ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు బి ఆర్ ఎస్ నాయకులకు లేదు**
**..మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



**చొప్పదండి ప్రభాత వార్త** చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నీతి నిజాయితీలకు నిదర్శనమని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శంకర్ మేడిపల్లి సత్యం పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆయన విలేకరుల సమావేశంలో మండిపడ్డారు చొప్పదండి పట్టణంలోని ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం ను అనే స్థాయి నీది కాదని, ఐదు సంవత్సరాలు అధికారం లో వుండి చొప్పదండి అభివృద్ధి కి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయని నువ్వు మాట్లాడుతున్నావా అన్నారు. 10సంవత్సరాలు అధికారం లో వుండి రామడుగు బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోలేదు కానీ మా ఎమ్మెల్యే అక్కడి రైతులతో మాట్లాడి మూడే మూడు రోజులలో బ్రిడ్జి రాకపోకలు సాగేలా చేసి నాలుగు మండలాల ప్రజల కష్టాలను నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు. నీతి నిజాయితీలకు మారు పేరు మా సత్యం అని తెలిపారు నీలా ప్రతి పనిలో కమిషన్ తీసుకునే వాడు కాదని, పేదలకు కొరకు ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వడానికి కూడా కమిషన్ తీసుకున్న నువ్వు కూడా స్థాయి గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు. ఇంకోసారి మేడిపల్లి సత్యం గురించి మాట్లాడితే ఊరుకోబోమని, నీ స్థాయి మరచి పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే నిన్ను వదిలేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, వొళ్లల కృష్ణహరి, మావురపు రాములు తోడేటి డేవిడ్ మార్కెట్ డైరెక్టర్స్ పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి,నల్లాల అఖిల్, కొ హేట్టే చంద్రయ్య, దూస కైలాస పతి, కనుమల్ల రాజశేఖర్,గంగారాం,విద్యాసాగర్, పెద్ది శ్రీనివాస్,జహంగీర్, చిల్ల శంకర్, నూనె చందు, కళ్యాణాపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అభివృద్ధిపై మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ లేదు

*గంగాధర.. ప్రభాత వార్త*



గంగాధర మండల కేంద్రం లోని ఎమ్మెల్యే కార్యాలయం లో పార్టీ నాయకులు అభివృద్ధి అంటే ప్యాలెస్ కట్టుకోవడం కాదు, నియోజకవర్గ అభివృద్ధి అన్న సంగతి రవిశంకర్ గుర్తుంచుకోవాలని ..ఎమ్మెల్యే సత్య మును విమర్శిస్తే చొప్పదండి నియోజకవర్గం లో అడుగడుగునా అడ్డు కుంటం చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శిస్తే గుడ్డలూడదీసి కొడతామని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ను రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడగొండ నర్సింగ్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య హెచ్చరించారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ సొంత అభివృద్ధి కే ప్రాధాన్యత ఇచ్చాడని, బూరుగుపల్లి గ్రామంలో ప్యాలెస్ లాంటి ఇంటిని నిర్మించు కున్నాడని, అభివృద్ధి అంటే సొంత అభివృద్ధి కాదని, నియోజకవర్గం అభివృద్ధి అన్న సంగతి ఆయన గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఒక్క రూపాయి ఆశించకుండా కష్టపడ్డ కార్య కర్తలకు పదవులు ఇచ్చాడని గుర్తు చేశారు చొప్పదండి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామని, గ్రామాల్లో తిరగ కుండా అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, తడగొండ హనుమంతు, ముచ్చ శంకరయ్య ,దికొండ మధు,గంగాధర సుదర్శన్ , దోమకొండ మహేష్ ,మ్యాక వినోద్, కోలాపురం లక్ష్మణ్, కర్ణ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, బొమ్మవేణి తిరుపతి, వేముల భాస్కర్, తోట కరుణాకర్ ,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తుడి లచ్చన్న

**గంగాధర... ప్రభాత వార్త** గంగాధర మండలం నారాయణ పూర్ గ్రామానికి చెందిన పరుపుదాల్ల కొమురవ్వ గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది ఈ విషయాన్ని తెలుసు కున్న యువసేన సభ్యులు తూడి లచ్చన్న కు తెలపగా వెంటనే స్పందించి వారి గ్రామానికి వెళ్లి పరామర్శించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తమ్ 10000/ ఆర్థిక సహాయం అందజేశారు

చొప్పదండి వార్త



## చిల్ల శ్రావణ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షునిగా నూతనంగాఎన్నికైన చిల్ల శ్రావణ్ కుమార్ ను నుచొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి అత్యధిక సీట్లు గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు కార్యకర్తలకు అండగా ఉండి చొప్పదండిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని కోరారు కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కొలిమికుంట మాజీఎంపీటీసీ కోటేష్, ఎడవల్లి రాజారామ్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, చల్లా అనూష్, చీకటి పవన్, రాపల్లి రంజిత్, గుజ్జేటి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మల్యాల లో ముగిసిన అనురాధ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

మల్యాల, ప్రభాతవార్త





మల్యాల మండల కేంద్రం కు చెందిన వడ్డేపల్లి అనురాధ స్మారకార్థం క్రాస్ రోడ్డు సమీపంలో నిర్వహిస్తున్న ఎం ఎం పి ఎల్25 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు , ఈ సందర్భంగా ఫైనల్ లో ఎం కె ఆర్, ఎస్.వి.ఆర్ జట్లు తలపడగా, కాలి కంటి రాజశేఖర్ కు చెందిన ఎం కే ఆర్ జట్టు విన్నర్ గా నిలవగా ఈ జట్టుకు నిర్వాహకులు వడ్డేపల్లి శశాంక్ శ్రీనివాస్ లు రూ, 25555 , ఎస్ వి ఆర్ రన్నర్ జట్టుకి రూ,12222 లు విలువచేసే చెక్కు ల తో పాటు ట్రోఫీ లను మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ,కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి , బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు, కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## కౌశిక్ రెడ్డి తీరుకు నిరసనగా కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**మల్యాల, ప్రభాతవార్త** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ వ్యవహార తీరు రోజురోజుకీ మితిమీరి పోయి సైకోల ప్రవర్తిస్తున్నాడని, ఆయన తీరును నిరసిస్తూ కరీంనగర్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో గురువారం మల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, శనిగరపు తిరుపతి,సింగిల్ విండో డైరెక్టర్ సంత ప్రకాష్ రెడ్డి, లక్ష్మాచారి, అగంతం వంశీ, ప్రతాప్ ,వెంకన్న, హరినాథ్, రామాంజనేయులు, కటకం వినయ్ , పోతరం గ్రామ శాఖ అధ్యక్షులు కంటే అరుణ్ కుమార్, శ్రీనివాస్ మోహన్, శ్రీ కోటి శ్రీకాంత్, రాజిరెడ్డి రాజేశం తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో పలు ఆర్ఎంపిల క్లీనిక్‌లు సీజ్

-నిబంధనలకు విరుద్ధంగా మందుల నిలువ తో క్లినిక్ ల ఏర్పాటు -అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారన్న కారణంతో తనిఖీలు నిర్వహించిన అధికారులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంతోపాటు రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా క్లీనిక్ లను ఏర్పాటు చేసి అందులో మందులు నిలువ చేస్తూ ప్రజలకు వైద్యం చేస్తున్నారన్న కారణంతో జిల్లా వైద్య అధికారి రజిత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది గురువారం తనిఖీలు నిర్వహించారు వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ లోని శ్రీ లక్ష్మీ ప్రసన్న ల్యాబ్, మహేష్ క్లినిక్, రవీందర్ క్లినిక్ లను, అలాగే వట్టెంలా గ్రామంలోని ఓ క్లినిక్ తో పాటు పలు గ్రామాలలో జిల్లా వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. వేములవాడ పట్టణంలో తాసిల్దార్ మహేష్, టౌన్ సీఐ వీర ప్రసాద్ తో పాటు స్థానిక పోలీసుల సహాయంతో గాంధీ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మూడు క్లినిక్ లలో ఉన్న మందుల తోపాటు ఆసుపత్రిని అధికారులు సీజ్ చేశారు. బుధవారం నాంపల్లి గ్రామంలోని ఓ క్లినిక్ ను కూడా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారన్న కారణంతో సీజ్ చేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా పలు గ్రామాలలో ఆర్ఎంపి క్లినిక్లను అధికారులు తనిఖీ చేస్తున్నారు. లైసెన్స్ లేకుండా మందులు నిలువ చేయడమే కాక ఆర్ఎంపీలు అర్హత లేకుండా ఆస్పత్రి నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం చేస్తున్నారని దీనివల్ల ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని అధికారులు తెలిపారు. అర్హత లేకుండా క్లినిక్లను నిర్వహిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కాగా జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీల క్లినిక్ లా పై దాడులు జరగడంతో గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు అయోమయానికి గురవుతున్నారు.

## డిప్లమా స్టూడెంట్ ఫెడరేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

డిప్లమా స్టూడెంట్ ఫెడరేషన్ (డిఎస్ఎఫ్) క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయన నివాసంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్ఎఫ్ స్థాపించిన నాటి నుంచి ఇప్పటి వరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం డిఎస్ఎఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం, వారి సంక్షేమం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్లమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎరవెల్లి జగన్, కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సుద్దాల మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి, సుద్దాల మాజీ ఎంపిటిసి ఎరవెల్లి రాజయ్య, కాంగ్రెస్ యువ నాయకులు అవురం సురేష్, ఎరవెల్లి విజయ్ కుమార్, డిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌ఛార్జి మానం శ్యాం, శాతవాహన యూనివర్సిటీ



ఇన్‌ఛార్జి రాకేష్ ముదిరాజ్, ఎంజియు ఇన్‌ఛార్జి కుటుమల్ల ప్రదీప్ కుమార్, డిఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నగునూరి హరీష్ కుమార్, మహ్మద్ సోహెల్, నాయకులు శివ కుమార్, అరవింద్, వంశీ, నితిన్, సాయి కిరణ్, మానం సల్మాన్, మనోహర్, పొన్నులు తదితరులున్నారు.

## గత ప్రభుత్వంలో పట్టా భూములను లాక్కున్న రైతులకు తిరిగి భూములు ఇవ్వాలి

**సిపిఐ నాయకులు కడారి రాములు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని,దళితుల జాగాలను లాక్కోవడం జరిగిందని,వేములవాడ ఎల్లమ్మ గుడి పక్కన ఎ లకు చెందిన జాగాలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని సిపిఐ నాయకులు కడారి రాములు అన్నారు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిప్పాపూర్ భూడిదకుంటలో 33 ఎకరాల జాగా గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే, టిఆర్ఎస్ ప్రభుత్వంలో సాగు చేసుకుంటున్న వాటిని లాక్కోవడం జరిగిందని, నాంపల్లి పల్లగుట్టలో ఎ, బి, మైనారిటీ కులాలకు చెందిన జాగాలను లాక్కోవడం జరిగిందని, మర్రిపెల్లిలో దళితులకు ఇచ్చిన జాగాలను బ్లాక్ లిస్టులో పెట్టడం జరిగిందని అన్నారు. రైతులకు,దళిత,మైనారిటీ కులాలకు ఇవ్వాలని, కొండచేరువులో 80 ఎకరాలు పోడు సాగు చేసుకుంటున్నా వారికి వారికి పట్టాలు ఇవ్వాలని వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివే యాలని,ననుగుల్బ్లులపైన పెట్టిన కేసులను పూర్తిస్థాయిలో ఎత్తివేసి పోడు జాగాలను పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్లదేవరాజు, కోరేపు శ్రీను,కోరేపుక్రాంతి,తుమ్మ లక్ష్మణ్, పెంటమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా పరుశురాం నియామకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డవేని పరుశరాం గారిని నియమిస్తూ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు 1972 సంవత్సరం నుండి విద్యార్థి దశ నుండి అలుపెరుగని పోరాటం చేస్తూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు వాటా కల్పించాలని ఎన్నో ఉద్యమాలు చేపట్టారన్నారు. విద్యార్థులకు బీసీ స్కాలర్షిప్ మరియు గురుకులాలు స్థాపించడానికి ఎంతో కృషి ఉందన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలని అన్నారు. జిల్లాలో బిసి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ , ఉపాధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్ ,వేములవాడ అర్బన్ మండల అధ్యక్షురాలు మ్యన సుమ,



వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా వారియర్ గడ్డం నరేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్, కార్యదర్శి ఎగుర్ల కనకరాజు, ఎల్ల సతీష్, రెడ్డవేని వినయ్, గుంటి అరవిందు, అజయ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చందుర్తి జనవరి 16 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీ చందర్ అన్నారు, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని సహాయక మోటారువాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ గురువారం చందుర్తి మండలం లో ద్విచక్ర వాహన దారులకు ఆటో రిక్షా డ్రైవర్ లకు రోడ్డు భద్రతా, ప్రయాణం, పిల్లల పట్ల జాగ్రత్త, ప్రయాణములో ప్రమాదాల జరవకుండా తీసుకునే జాగ్రత్తల పై అవగాహన కల్పించారు, అదేవిధంగా రోడ్డుపై ప్రయానిస్తున్న ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కలుగు ఇబ్బందులు చట్టరిత్యా తీసుకునే చర్యలకు గురించి తెలిపారు, ప్రయాణికులను చేరవేసే ఆటోరిక్షా వారికీ తగు సూచనలు సలహాలు తెలిపారు. ఇతరవాహనాలకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వాహన తనిఖీలో భాగంగా వాహనాలకు సంబంధిత పత్రాలు లేనందున పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# వేములవాడ వార్త

## యువత క్రీడల్లో రాణించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



యువ క్రీడాకారులు నైపుణ్యం గల క్రీడల్లో రాణించాలని, తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ అన్నారు. కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌కు గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కొనరావుపేట మండల బిజెపి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన ఆయనకు నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం బావుసాయి పేట, చందుర్తి గ్రామాల మధ్య జరుగుతున్న పోటీలకు ఆయన టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత రాజకీయాల్లో సైతం రాణించాలని, రాజకీయాల్లో యువ సేవ ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బైరగోని సురేష్, బూత్ అధ్యక్షులు జెట్టి విజయ్, ఎడ్ల సుధాకర్, దర్శనాల శ్రీనివాస్, గుండా శ్రీకాంత్, జెట్టి హనుమాన్లు, వేణు, గ్యార శేఖర్, జలపతి, వట్టిమల్ల హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2008-09లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం గురువారం రాముల గుట్ట వద్ద జరిగింది. 16 సంవత్సరాల తర్వాత 2008-09 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఒక వద్దకు చేరుకొని ఒకనొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి, ఆట పాట సంబురాలతో సాయంత్రం వరకు ఎంతో సంతోషంగా గడిపారు.

## మహనీయుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

చందుర్తి జనవరి 16 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో నెలకొల్పిన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బుద్ధుడి విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్,పులి సత్యం గౌడ్, అన్నారు. గురువారం వారు చందుర్తిలో మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో విగ్రహ లను ఏర్పాటు చేయడం జరిగిందని శుక్రవారం ఈ విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతుర న్నారు, విగ్రహాల ప్రారంభోత్సవం సంద ర్భంగా కళాబృందం చే ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పార్టీలకతీతంగా మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.

# అసలైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు

రామగిరి ప్రభాతవార్త:



అసలైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ పై క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గుగుల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు, రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్, పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 202324 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. ఈ సర్వేలో కమాన్ పూర్ తాసిల్దార్ వాసంతి, గిరిదవారి స్రవంతి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త



## మంథని మున్సిపల్‌లో నూతన రేషన్ కార్డుల సర్వే

### చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలో నూతనంగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితా ప్రభుత్వం నుండి వచ్చిన దాని పైన గురువారం మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి వార్డుల్లో సర్వే నిర్వహించారు. మంథని మునిసిపల్ పరిధిలోని అన్ని వార్డులలో కౌన్సిలర్స్ సమక్షములో వార్డ్ ఆఫీసర్స్ నూతన రేషన కార్డ్స్ పరిశీలన చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు జాబితాల్లో ఉన్నాయా లేవా అని వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్ వేముల లక్ష్మి సమ్మయ్య, వార్డ్ ఆఫీసర్స్, తివిలీ, ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఆర్.జి3 జి.ఎం


రామగిరి ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను గురువారం రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి సింగరేణి సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్ ను అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడ్డేపల్లి రామచందర్ ను కలిసిన ఆర్.జి3 జి.ఎం

రామగిరి ప్రభాతవార్త:



జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ను గురువారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిని కలిసిన మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

తంగళ్ళపల్లి, జనవరి 16, ప్రభాతవార్త.



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను తంగళ్ళపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఏగుర్ల కరుణాకర్, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలందరిని ఏకతాటిపైకి తెచ్చి రానున్న రోజుల్లో నిర్వహించబోయే భవిష్యత్తు కార్యాచరణపై ఆర్ కృష్ణయ్యతో చర్చించినట్లు కరుణాకర్ పేర్కొన్నారు.

## గంజాయి మత్తులో దాడి

### -ఇద్దరికీ తీవ్ర గాయాలు

### వేములవాడలో ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి..

వేములవాడ ప్రభాతవార్త:





గంజాయి మత్తులో జనవరి 14 వ తేదీన తెల్లవారు జామున జరిగిన దాడి ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పోలీసుల దృష్టికి వెళ్లడంతో జరిగిన దారుణం పై కూపి లాగుతున్నారు. వేములవాడ పట్టణంలోని భగవంతు రావు నగర్ లో గంజాయి మత్తులో యువకుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో మంచిర్యాల జిల్లాకు చెందిన రాజేందర్ శంకర్ కు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే దాడి జరుగుతున్న సమయంలో అటుగా వెళుతున్న స్థానికులు ఆపే ప్రయత్నం చేసిన విచక్షణ రహితంగా దాడి చేయడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకునే లోపే దాడి చేసిన వ్యక్తులు పారిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సి సి ఫుటేజీలను స్థానికులను అడిగి వివరాలను సేకరిస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ వీర ప్రసాద్ తెలిపారు.

## ముగిసిన పీర్ బాబా పహాడి దర్గా ఉరుసు ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట పరిధిలోని గుట్టపై గల పీర్ పహాడీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. బుధవారం ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు బుధవారం రాత్రి పీర్ పహాడీ సాబ్ కు వివిధ గ్రామాల నుండి సందల్ గంధం తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. రాత్రి అంతా స్వామివారి వద్ద కవాలి తదితర ప్రోగ్రాంలు నడిచాయి. భారీ ఎత్తున దుకాణాలు వెలిశాయి. రాత్రి నుండే భక్తులు గుట్ట పైకి ఎక్కి స్వామి వారి వద్ద ఫాతిహా పూజ నిర్వహించి స్వామి వారి వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఈ ఉత్సవాలకు గాను గోదావరిఖని, పెద్దపల్లి, కరీంనగర్, రామగుండం, మంథని తోపాటు కమాన్ పూర్, ఎనిమిదవ కాలనీ తోపాటు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. అలాగే కరీం ఆధ్వర్యంలో అశ్వం యొక్క విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. ప్రతి రజబ్ లో ఈ వేడుకలు ఉరుసు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో గురువారం సాయంత్రం ఉరుసు ముగిశాయి.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులే పత్రికలు

### వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసిల్దార్ యాకన్న

ఓదెల ప్రభాతవార్త:

ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా ఉండేవే పత్రికలని ఓదెల మండల తహసిల్దార్ బి యాకన్న అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో వార్త జాతీయ దినపత్రిక 2025 నూతన క్యాలెండరు తహసిల్దార్ బి యాకన్నా తో పాటు నాయకులు ఆవిష్కరించినారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అనేక అవినీతి కుంభకోణాలను వెలికి తీసిన చరిత్ర వార్త దినపత్రికకు ఉందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల పత్రికలు పనిచేయాలని గత పాతిక సంవత్సరాల నుండి వార్త దిన పత్రికకు ప్రజలలో మంచి గుర్తింపు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పిహెచ్ డాక్టర్ ఎండి సహబాజ్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మ్యొండయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి, నాయకులు రెడ్డి రజనీకాంత్, వంగ రాయమల్లు, రావికంటి రవి, రాపల్లి రాజయ్య, కానిగంటి శంకరయ్య, బోడకుంట నందయ్య, పిట్టల నరసింగం, సిరిశెట్టి రాహుల్, రాచర్ల రాకేష్, మినుగు సంతోష్, దొమ్మటి సదానందం, రాచర్ల సారయ్య. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్,ఎస్సి వర్గీకరణ లక్ష్యం

-చెన్న కుమార స్వామి

ఎండపల్లి, ప్రభాతవార్త :



మండలంలో, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేయడమే ధ్యేయంగా ఎస్సి వర్గీకరణ లక్ష్యంగా కమిటీలను నియమిస్తున్నట్లు ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో ఎస్సీ వర్గీకరణ కోసం తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చర్లపల్లి గ్రామంలో మండల శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చుంచు అనిల్ ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి నాగేష్ ప్రధాన కార్యదర్శి దావుల బెన్నీ అధికార ప్రతినిధి రామగిరి ఆది బాబు, ప్రచార కార్యదర్శి కలమడుగు కమలాకర్ కోశాధికారి తడగొండ కార్తీక్ కార్యవర్గ సభ్యులుగా శంకర్, బాబు, మారుతీ, గంగాధర్ లక్షణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మార్గం రామస్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయాన్ని ఫోన్లో తెలుసుకుని తూడి లచ్చన్న వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి వారికి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెరుక మహేష్, పెంచాల మహేష్, నాగార్జున, కరుణాకర్, నరేష్ పాల్గొన్నారు.

## కోతుల దాడిలో దినసరి కూలీకి తీవ్ర గాయాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో ఇటీవల కోతులు దాడి చేయగా దినసరి కూలీ రాధ అనే మహిళ చేతులు విరిగి తలకి తీవ్ర గాయాలపాలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలో దినసరి కూలీ చేసుకుంటున్న రాధ రోజు మాదిరిగా కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చి పనులు చేస్తుండగా కోతుల మంద ఒక్కసారిగా రాధను వెంబడించడంతో పక్కనే ఉన్న మురికి కాల్వలో పడడంతో తలకు, చేతులకు తీవ్ర గాయాలు పాలైంది. ఇది గమనించిన చుట్టుపక్కల వారు కోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన మహిళను తొలుత పట్టణ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్రథమ చికిత్స అనంతరం రాధను మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కోతుల దాడిలో గాయపడిన మహిళ దినసరి కూలీ చేసుకుంటునే పూట గడిచే పరిస్థితి ఉంది. తన చేయి విరగడంతో ఉపాది కోల్పోయానని, రాధ బోరున విలపిస్తూ, ఆవేదన వ్యక్తం చేస్తుంది. హుజురాబాద్ పట్టణంలో నిత్యం ఎదో ఒక చోట ప్రజలపై కోతుల దాడి చేస్తూనే ఉన్న పట్టించుకునే నాథుడే కరువైనట్లు పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు కోతులను అడివికి తరలించాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు చేతులెత్తి వేడుకుంటున్నారు.

## భూ సర్వేను వేగవతం చేయాలి

జెడ్పి సీఈవో

ఓదెల, ప్రభాతవార్త:

సాగుకు యోగ్యం కానీ భూములను అలాగే సాగు చేసే భూముల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి జడ్పీసీఈవో నరేందర్ అన్నారు ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వివిధ గ్రామాల అధికారులకు పలు సూచనలు చేసినారు అనంతరం పోత్కాపల్లి లో భూముల సర్వేలో పాల్గొని సంబంధిత అధికారులకు సర్వే నీ పకడ్బందీగా నిర్వహించి వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమం లో తహసిల్దార్ బి యాకన్న,ఎంపిడిఓ జి తిరుపతి,మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతక పెల్లి గ్రామంలో ఉన్న బిఎస్పీ పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ నక్క గంగాధర్ గురువారం పెగడపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గత నాలుగు రోజుల క్రితం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బీఎస్పీ పార్టీ జెండా గద్దెను యంత్రాలతో ధ్వంసం చేశారని , వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పెగడపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్రా శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్, మండల సీనియర్ నాయకులు పెంట మల్లేశం, సి పెల్లి బాబు, కొత్తూరు శంకరయ్య, గొల్లపల్లి మండల నాయకులు కళ్ళపెల్లి తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:



లబ్ధిదారులు ఎంపికపై కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉన్న పథకములైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయుటకు గాను ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాల వారిగా గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో అనుసరించాల్సి నటువంటి విధి విధానాల పై పలు సూచనలు చేశారు ఈనెల 21న శాలపల్లి, ఏడుమో టలపల్లి, రాజారాం పల్లి, ఐతు పల్లి, ఆరవెల్లి, కీచులాటపల్లి, 22న లింగాపూర్, నామాపూర్, మ్యాకవెంకయ్య పల్లి, నందగిరి, దేవి కొండ, మద్దులపల్లి, 23 న బతికేపల్లి, ల్యాగలమర్రి, నుద్ధ పెల్లి, దోమలకుంట, రాములపల్లి, రాంబద్రునిపల్లి, 24న పెగడపల్లి, నరసింహుని పేట, వెంగలాయిపేట, ఎల్లాపూర్, నంచర్ల గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి. రవీందర్ , మండల పంచాయతీ అధికారి మహేందర్ , పి ఆర్ ఏ ఈ షంషీర్ ఆలీ, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జయవరం గ్రామంలో అభివృద్ధి పనులకు ఐదు లక్షల ఎంపీ నిధులు మంజూరు

**కేంద్రమంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ బిజెపి నాయకులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నిలబెట్టుకున్నారని వేములవాడ రూరల్ బిజెపి నాయకులు ఎండ్రాల ప్రవీణ్, తుం రమేష్ అన్నారు.వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామ అభివృద్ధి కోసం, కరీంనగర్ ఎంపీ నిధుల నుండి ఐదు లక్షలు మంజూరు చేయడం పట్ల రూరల్ మండలం బిజెపి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. అలాగే నిధులు మంజూరుకు సహకరించిన, వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి చేన్నమనేని వికాస్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు..

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

వెల్గటూర్,ప్రభాత వార్త:



వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు.వెల్గటూర్ పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం.. దీక్షాపరులు,గ్రామస్థులు, నాయకుల కోరిక మేరకు వెల్గటూర్ పెద్దవాగు సమీపంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం మెగా కంపెనీ వారి సహాయంతో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపించారు.దీనిలో భాగంగా గురువారం పెద్ద వాగు సమీపంలో ఆలయ నిర్మాణం కోసం స్థానిక ప్రజల సమక్షంలో భూమి పూజ చేసారు.అందరి సహకారంతో అయ్యప్ప ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తి కావాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు,నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**-జగిత్యాల జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సిబ్బందికి సూచించారు. పెగడపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, ఫార్మసీ, ల్యాబ్ ను పరిశీలించారు. ఆ సంక్రమిత వ్యాధులైన బిపి, మధుమేహం, క్యాన్సర్ పై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఓపి సేవలు పెంచాలని, వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. చిన్నపిల్లల టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ శ్రీనివాస్, డిపిఓ రవీందర్, మండల వైద్యాధికారి నరేష్, సిహెచ్ఓ మహేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికపై అవగాహన సదస్సు

పెగడపల్లి, ప్రభాతవార్త:



లబ్ధిదారులు ఎంపికపై కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అవగాహన కల్పించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉన్న పథకములైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయుటకు గాను ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాల వారిగా గ్రామ సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో అనుసరించాల్సి నటువంటి విధి విధానాల పై పలు సూచనలు చేశారు ఈనెల 21న శాలపల్లి, ఏడుమో టలపల్లి, రాజారాం పల్లి, ఐతు పల్లి, ఆరవెల్లి, కీచులాటపల్లి, 22న లింగాపూర్, నామాపూర్, మ్యాకవెంకయ్య పల్లి, నందగిరి, దేవి కొండ, మద్దులపల్లి, 23 న బతికేపల్లి, ల్యాగలమర్రి, నుద్ధ పెల్లి, దోమలకుంట, రాములపల్లి, రాంబద్రునిపల్లి, 24న పెగడపల్లి, నరసింహుని పేట, వెంగలాయిపేట, ఎల్లాపూర్, నంచర్ల గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి. రవీందర్ , మండల పంచాయతీ అధికారి మహేందర్ , పి ఆర్ ఏ ఈ షంషీర్ ఆలీ, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి జాబితా వివరాలను ప్రదర్శించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ముత్తారం మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన**

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న 4 పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి, ఈ నెల 18వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలనని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలో జరుగుతున్న రేషన్ కార్డు, రైతు భరోసా సర్వేలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామాలలో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో శనివారం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాళ్లు, రప్పలు ఉన్న భూములు, సాగునీటి ప్రాజెక్ట్‌లకు సంబంధించి భూసేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లే ఔట్ ఉన్న భూములు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూములు, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి, అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ముత్తారం తహశీల్దార్ సుమన్, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

# రైతుల లబ్ధి కోసమే గోదావరి నదిలో నీటి విడుదల

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

వ్యవసాయ సాగులో రైతులకు లబ్ధి చేకూర్చేందుకే గోదావరి నదిలోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గల గోదావరి నదిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లక్ష్మణ్ కుమార్ సందర్శించి గోదావరి నదికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి నదిలో నీళ్ల లేకపోవడంతో వ్యవసాయ సాగుకు ఇబ్బంది అవుతుందని రైతులు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి తోపాటు నీటి పారుల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అందుకు వెంటనే ఇవాళ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించడానికి చర్యలు తీసుకున్నారని అన్నారు. జగ్గసాగర్ నుండి 1 టిఎంసి నీటిని గోదావరి నదిలోకి వదిలి పెట్టారని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుల శాఖ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వీరి చిత్రపటాలకు నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అంతకుముందు లిఫ్ట్ ను ప్రారంభించి నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పదోన్నతితో పోలీసు శాఖలో స్థాయితోపాటు మరింత బాధ్యత

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- 13 మంది ఎఎస్ఐలకు ఎస్ఐగా పదోన్నతి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



పదోన్నతితో పోలీసు శాఖలో స్థాయితోపాటు మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎఎస్ఐగా పని చేస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెరిగిన బాధ్యతను క్రమశిక్షణా యుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సిపి అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతీ ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ రావు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**- అధికార ప్రతిరోజు పరిశీలించాలి**

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 6వ,7వ,8వ వార్డులలో గురువారం 1 కోటి 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా వార్డులలో శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ..1 కోటి 5 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేయటం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో జగిత్యాల లో 70 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి...మోతే చెరువు లో మురుగు నీరు చేరకుండా 2 కోట్ల 80 లక్షలతో ఎస్ టి పి ఏర్పాటు.నూకపల్లి డబుల్ బెడ్ ఇండ్లను జగిత్యాల మున్సిపల్ లో కలిపే ప్రక్రియ తుది దశలో ఉందని,గవర్నర్ సంతకం అయింది గెజిట్ రావాల్సి ఉంది అన్నారు.హైడ్రా మంచి కార్యక్రమం.జగిత్యాల పట్టణంలో గత మున్సిపల్ లో చేసిన పనుల కన్నా 5 రేట్ల పైగా పనులు చేయడం జరిగింది.ఒక్కో వార్డు లో 1 కోటి నిధుల పైగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయటం జరిగింది.నూతన నిర్మాణాలు చేపట్టే ముందు లేఅవుట్ ప్రకారం నిర్మాణం చేపట్టాలి.జగిత్యాల పట్టణం లో అమృత్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి మంచినీటి అందజేయడం కోసం పనులు జరుగుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అడు వాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సి లర్ లు కొలాగాని ప్రేమలత సత్యం, వల్లేపు రేణుక మొగిలి,మలవ్వ తిరుమ లయ్య,కో ఆప్షన్ శ్రీనివాస్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు, బీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి బిడ్డగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల గ్రామంలో 2 కోట్ల 3 లక్షల రూపాయలతో సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీ లనిర్మాణాలకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన గడ్డ రుణం తీర్చుకోవడానికి ముందుకు సాగుతున్న. నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వ విప్ మరో మెట్టు ఎక్కించారన్నారు. మన ప్రాంత అభివృద్ధికి కలెక్టర్ సహకారాలు అందిస్తున్నారు. పేద ప్రజలు ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నెల 26వ తేది నుండి మంజూరు చేయోతున్నాం. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుంది. 2009లో మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మన ప్రాంతం మరోలా ఉండేది. గతంలోనే రుద్రంగి నాగారం, జోగాపూర్ చెరువు, చందుర్తి చెరువులను పూర్తి చేసుకున్నాం. రాముడికి 14 ఎండ్లు వనవాసం లాగా మనకు కూడా 14 ఎండ్లు కష్టాలు పడ్డా. 1కోటి 27 లక్షలతో మొయిన్రోడ్ సైడ్ డ్రైనేజీతో పాటు అప్రోచ్ రోడ్డులను నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. రుద్రంగి ప్రజల చిరకాల కోరిక అయిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి పనులు జరుగుతున్నాయన్నారు. కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు జేఈఈ, నీట్ కోచింగ్ కోసం కలెక్టర్ చొరువతో ఆన్లైన్ క్లాస్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంబేద్కర్ చౌరస్త నుండి హనుమాన్ ఆలయం మీదుగా ఇందిరాచౌక్ వరకు కోటి 50 లక్షలు మంజూరు. చేసుకోవడం జరిగిందన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏటీసీ ఏర్పాటుతో మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయన్నారు. 62 లక్షలతో రామకృష్ణపూర్ పల్లెకు వెళ్లే దారిలో కల్వర్టుకు నిధులు మంజూరు, సెంట్రల్ లైటింగ్లో హైమస్ లైట్లు, కేజీబీవీ పాఠశాలలో బోర్ మోటర్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజపాలనలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంటు, సన్నలకు బోనస్, ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు వంటి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందన్నారు. 7లక్షల కోట్లు అప్పుకు నెలకు 6 వేల కోట్లు వడ్డీ కడుతున్నమన్నారు. అయిన అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ కూడా అపడం లేదన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2లక్షల రైతు రుణమాఫీ చేశామన్నారు. రానున్న రోజుల్లో రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, డీఈ పవణకుమారి, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ నటరాజ్, ఎస్ఐ అశోక్, ఎఈ మనోహర్, ఎపీఎం రాజు మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత నాయకులతో పాటు గ్రామస్తులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు త్వరగా 42 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకు రావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన 42 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగనంలో నిర్మాణమవుతున్న 42 పడకల ఆసుపత్రి భవనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి ప్రాంగనంలో మరో 42 పడకల ఏర్పాటు చేసేలా భవన నిర్మాణం జరుగుతుందని, వీటి పనులను జనవరి చివరి వారంలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మొదలగు వాటిపై ఇంజనీర్లతో సమన్వయం చేస్తూ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పనులు వేగవంతంగా జరగడంతోపాటు నాణ్యత అంశంలోనూ ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.